తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 26 ఫిబ్రవరి 2025 | పేజీలు-21

## ఆర్యవైశ్యులు సంఘటితం కావాలి



# ఇక పాఠశాలల్లో తెలుగు తప్పనిసరి




- ఆదేశాలు జారీ చేసిన ప్రభుత్వం
- పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్‌ను తప్పనిసరిగా బోధించాలని ప్రభుత్వం నిర్ణయం
- పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో తెలుగు సబ్జెక్ట్‌ను తప్పనిసరిగా బోధించాలని డిసైడ్ చేసింది. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఐబీ సహా ఇతర బోర్డు పాఠశాలల్లో అమలు చేయాలని ఆదేశించింది. తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా అమలు చేసేందుకు విద్యాశాఖకు అనుమతి ఇచ్చింది. తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. 9వ తరగతి వారికి 2025-26 విద్యా సంవత్సరం నుంచి, పదో తరగతికి 2026-27 విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

### ఏనుమాముల మార్కెట్‌కు

# పోటెత్తిన మిర్చి

**ధర పడిపోతుండటంతో రైతుల్లో దిగులు**



**వరంగల్,**

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు ఎర్ర బంగారం పోటెత్తింది. యార్డు మొత్తం మిర్చి బస్తాలతో నిండిపోయింది. సుమారు 80 వేల మిర్చి బస్తాలు మార్కెట్ కు వచ్చాయి. అయితే ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర రావడంలేదని రైతులు ఆందోళన చెందుతున్నారు.ఆసియాలోనే రెండో అతి పెద్ద మార్కెట్ గా పేరున్న వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సోమవారం ఎరుపెక్కింది. ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి రైతులు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకురాగా.. యార్డు మొత్తం బస్తాలతో నిండిపోయింది. వరుసగా శని, ఆదివారం రెండు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్ కు సెలవులు రావడం, సోమవారం తిరిగి మార్కెట్ ఓపెన్ కావడంతో రైతులు - మిగతా2లో

### మహా శివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో

# ఘనంగా నిర్వహించాలి

**సమీక్షాలో అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలవకుండా విస్తృత ఏర్పాట్లు**




**మెదక్ (ప్రతినిధి) ఏడుపాయల, ఫిబ్రవరి -25,**

మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను - మిగతా2లో

# మహా శివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించాలి





-మొదటిపేజీ తరువాయి

అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు.

జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.

జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు.

జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.
గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు
2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం
ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య సిబ్బంది
వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు
ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు,
144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు, 12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధం
చెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశారు

పోలీసు బందోబస్తు

జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళ్లు, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.

ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై సమీక్షా సమావేశంలో
అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి , డీఎస్పీ
ప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఖ

## ఏనుమాముల మార్కెట్‌కు పోటెత్తిన మిర్చి

-మొదటిపేజీ తరువాయి

పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకొచ్చారువివిధ ప్రాంతాల నుంచి సుమారు 80 వేల బస్తాలతో రైతులు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డుకు రాగా, యార్డు మొత్తం ఎర్ర బంగారంతో నిండిపోయింది. కాగా ఓ వైపు మార్కెట్ యార్డుకు పెద్ద ఎత్తున మిర్చి బస్తాలు తీసుకు వస్తున్నా.. ఆశించిన స్థాయిలో రేటు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ కు దేశీ మిర్చి, వండర్ హాట్, యూఎస్ 341, డీడీ, దీపిక ఇలా వివిధ రకాల మిర్చి వస్తుండగా, దేశీ మిర్చి మినహా మిగతా ఏ రకానికీ 20 వేల గరిష్ట ధర రావడం లేదని అన్నదాతలు వాపోతున్నారు.వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మిర్చి ధరలు రోజురోజుకు పడిపోతుండటంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పెట్టిన పెట్టుబడి, వచ్చిన దిగుబడి, మార్కెట్ లో పలుకుతున్న ధరకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ వ్యాపారులంతా కుమ్మక్కై మిర్చి ధరలు తగ్గిస్తున్నారని ఆరోపిస్తున్నారు. కానీ ఎగుమతులు తగ్గడమే మిర్చి ధర పడిపోవడానికి కారణమని వ్యాపారులు చెబుతుండటం గమనార్హం. కాగా గతేడాది క్వింటా మిర్చి రూ.20 నుంచి 40 వేలు పలికింది.ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో ధరలు గిట్టుబాటు కావడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. లక్షల్లో పెట్టుబడి పంటలు సాగు చేస్తే మార్కెట్ లో రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకే ధర కడుతున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకుని మిర్చి రైతులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.కొంతమంది రైతులు ఆర్థిక పరిస్థితులు బాగోలేక మిర్చి తగ్గువ రేటుకే అమ్ముకుంటుండగా, మరికొందరు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ చుట్టూ ఉన్న కోల్డ్ స్టోరేజీలు మిర్చి బస్తాలతో నిండిపోతున్నారు. కాగా గతేడాది కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో చాలా మంది వ్యాపారుల మిర్చి బస్తాలు కూడా కోల్డ్ స్టోరేజీల్లోనే మూల్గుతున్నాయి. ఇప్పటికే దాదాపు 10 లక్షల బస్తాలకుపైగా కోల్డ్ స్టోరీజీల్లో నిల్వ ఉండగా, అందులో 90శాతానికిపైగా వ్యాపారులే కావడం గమనార్హం. ఇదిలాఉంటే ఈసారి కూడా ఎగుమతులు పెద్దగా లేకపోవడంతో మిర్చి ధర పెరగడం లేదని వ్యాపారులు చెబుతున్నారు. ముమ్ముందు మరింత ధర పతనం అయ్యే అవకాశం లేకపోలేదని స్పష్టం చేస్తున్నారు.వ్యవసాయ ఉత్పత్తుల ధరలు బాగా పడిపోయినప్పుడు, రాష్ట్రాలు సాయం కోరితే మద్దతు ధర పథకాల పరిధిలోకి రాని వ్యవసాయ ఉత్పత్తులను కేంద్రం సేకరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఆ నష్టాలను భరిస్తుంది. దీనికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అని పేరు పెట్టారు. కేంద్రం గిట్టుబాటు ధర ప్రకటించే వాణిజ్యపంటల జాబితాలో మిర్చి చేర్చకపోవడం వల్ల మిర్చికి ఈ ఫథకాన్ని అమలు చేస్తున్నారు. ఎగుమతులు కేంద్రం చేతిలోనే ఉంటాయి కాబట్టి..ఎగుమతి విధానంపై కేంద్రం కొన్ని నిర్ణయాలు తీసుకుంటే డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.

## మార్చి ఒకటి నుంచే రేషన్ కార్డులు జారీ

**హైదరాబాద్** : తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ ఏడాది మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్ జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# పలు సీసీ రోడ్ల పనులకు రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 65 లక్షల వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన. అలిండ్ సొసైటీ, భాగ్యలక్ష్మి నగర్ ఫేస్ -2 కాలనీలలో నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పిఏసీ ఛైర్మెన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, పద్మరావు, అలిండ్ ఎంప్లాయిస్



హౌసింగ్ కాలనీ ప్రెసిడెంట్ సత్యనారాయణ, భాగ్యనగర్ ప్రెసిడెంట్ మోహన్ ప్రసాద్, అలిండ్ సొసైటీ సెక్రటరీ సత్యం, ట్రెజరర్ ప్రకాష్, రామ్ రెడ్డి, సాయి రెడ్డి, రంగారావు, కిషోర్, చందు, వెంకటేశ్వర్ రావు, వెంకటేశ్వరా రెడ్డి శర్మ, చిన్ని సత్యనారాయణ, నాగేశ్వర్ రావు, ఖయుమ్, శ్రీనివాస్, భాగ్యనగర్ ఫేస్ 2 సెక్రటరీ పద్మారెడ్డి, సెక్రటరీ సూర్య జనార్దన్, మల్లేష్, నటరాజ్, జగన్నాథ్ రావు, నాగేశ్వర్ రావు, ఈశ్వర్ రావు, శ్రీధర్, బాలకృష్ణ, సాయి రెడ్డి, ముస్తఫా, అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఉత్పత్తులను ప్రపంచానికి చేరువ చేయడమే లక్ష్యం

**- తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సీఎండీ మోహన్ శ్యామ్ ప్రసాద్**

**- తెనాలి డబుల్ హార్స్ స్టాల్‌ను సందర్శించిన కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్**

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**

మా ఉత్పత్తులను ప్రపంచానికి చేరువ చేయడమే లక్ష్యమని తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సీఎండీ మోహన్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. దుబాయ్ వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో జరిగిన ప్రపంచంలోనే అతిపెద్ద వార్షిక ఆహార, పానీయాల వాణిజ్య ప్రదర్శన గల్ఫుడ్ 2025 లో పాల్గొంది. దుబాయిలో కొత్త కార్యాలయం కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ పేరుగాంచిందన్నారు. జనవరిలో గ్రేటర్ నోయిడాలో జరిగిన ఇండస్‌ఫుడ్ 2025లో పాల్గొన్నామన్నారు. గల్ఫుడ్ లో వరుసగా రెండో సారి పాల్గొనడం అంతర్జాతీయ విపణిలోకి ప్రవేశం చేేందుకు ఒక మంచి అవకాశమన్నారు. ఈ ప్రదర్శనతో మిడిల్ ఈస్ట్ మార్కెట్‌లో ప్రవేశానికి ఒక ముందడుగు అన్నారు. ఈ ఏడాది గల్ఫుడ్ 2025లో తెనాలి డబుల్ హార్స్ కొత్తగా మిల్లెట్ (సిరిధాన్యాలు) ఆధారిత ఉత్పత్తులను ప్రవేశపెట్టిందన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాటుల వైపు ప్రపంచం మారుతున్న నేపథ్యంలో మిల్లెట్లకు ఉన్న విపరీతమైన



డిమాండ్‌ను గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 38 శాతం మంది వినియోగదారులు ఇప్పటికే మిల్లెట్లను ఆహారంలోకి తీసుకుంటున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా భవిష్యత్ ఆరోగ్యకరమైన, స్థిరమైన ఆహారపు మార్గంలోకి సాగుతుందనేది స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఆ మార్పులో మేమూ ఉన్నామన్నారు. సంప్రదాయాన్ని ఆధునికతతో కలిపే లక్ష్యంతో మిల్లెట్ ఉత్పత్తులను పరిచయం చేయడం బ్రాండ్ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. గ్రామీణం నుంచి గ్లోబల్ దిశగా తెనాలి డబుల్ హార్స్ ప్రయాణం సాగుతుందన్నారు. నాణ్యతతో కూడిన ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను ప్రతి ఇంటికి అందించడమే లక్ష్యమన్నారు. గల్ఫుడ్ 2025 సందర్శకులు తెనాలి డబుల్ హార్స్ స్టాల్‌ను సందర్శించి, సంప్రదాయ భారతీయ రుచులను ఆస్వాదించవచ్చన్నారు.

## ఐ ఐ ఎం సి కళాశాలలో ప్రాజెక్ట్ వర్క్ పై ఒక రోజు విద్యార్థి అభివృద్ధి సదస్సుకు అనూహ్య స్పందన

**ఖైరతాబాద్ ,ఫిబ్రవరి 25:**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ కళాశాల, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ప్రైసెస్ సంయుక్తంగా 25 వ తేదీ ,మంగళ వారం మధ్యాహ్నం 2:00 గంటలకు లక్డికపుల్ లోని ఐ ఐ ఎం సి కళాశాల ప్రాంగణంలో "ప్రాజెక్ట్ వర్క్ పై అవగాహన సదస్సు"(డిగ్రీ ,పీజీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు) ను ముఖ్య అతిథి గా విచ్చేసిన ఉస్మానియా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి ప్రారంభించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అదేవిధంగా కళాశాలలు కూడా జాతీయ విద్యా విధానం 2020 సూచించిన విధంగా సమాజ అవసరాలకు ఉపయోగపడే వివిధ రకాల సాంకేతిక కోర్సులను అందించాలి అన్నారు. హైదరాబాదులో ఉన్న అన్ని కళాశాలలోకెల్లా ప్రతినిత్యం విద్యార్థులతో ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహింపచేస్తూ వారిలో ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికితీస్తున్న కళాశాలలు ఒకటి ఐఐఎంసి అని, ఇంకొకటి ఐపిఇ అని తెలియజేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఐ పి ఇ డైరెక్టర్ శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ ఐ పి ఇ ,ఐ ఐ ఎం సి కళాశాలలు సంయుక్తంగా గత కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులలో పరిశోధనా నైపుణ్యాలను పెంపొందిం చాలనే ఉద్దేశంతో ప్రాజెక్టు వర్క్ గైడెన్స్ పైన సదస్సును నిర్వహిస్తు న్నాయి. సదస్సు కోఆర్డినేటర్ కృష్ణకుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో పరిశోధన పై అవగాహన కలిగించి ఉత్తమ పరిశోధనలు చేసే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని తెలియజేశారు. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ కూర రఘువీర్ అతిథులతో కలిసి పరిశోధనా విధానంతో కూడిన "ప్రాజెక్ట్ వర్క్ గైడెన్స్" అనే




పాకెట్ డైరీ ని ఆవిష్కరింపజేశారు. సదస్సులో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొ.పాట్రిక్, ప్రొ.రంజిని, ప్రొ.నరేంద్రనాథ్, ప్రొ.సత్య నారాయణ ,ప్రొ. కళ్యాణి, డా.స్వాతి, ఐ పి ఇ కి చెందిన ప్రొ. అనంత కుమార్ ప్రొ. రామకృష్ణ,, ప్రొ. చంద్రశేఖర్,ప్రొ. సింజు శంకర్ పరిశోధన విధానం, సమాచార సేకరణ ,సమాచార విశ్లేషణ, నివేదిక రూపకల్పన, పరిశీలనా గ్రంథాల క్రమం మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జంట నగరాలకు చెందిన 50 కళాశాల నుండి 800 పైగా విద్యార్థులు పాల్గొని పరిశోధన గురించి చాలా విషయాలు నేర్చుకున్నామని ఈ సదస్సు మా యొక్క ప్రాజెక్టు వర్క్ చేయడానికి ఎంతో ఉపయోగపడుతుందని సంతోషం వ్యక్తం చేశారు.ఈ సదస్సులో పాల్గొన్న విద్యార్థులకు ఐ ఐ ఎం సి - ఐ పి ఇ వారి ఉచిత కిట్ , ఉచిత పాకెట్ ప్రాజెక్టు వర్క్ గైడ్,ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డా. తిరుమల రావు, డా. సంతోషి , అధ్యాపక ,అధ్యాపకేతర బృందం, స్టూడెంట్ కౌన్సిల్ విద్యార్థి సభ్యులు, విద్యార్థి నాయకులు పాల్గొని వారి యొక్క సహకారాన్ని అందించారు.

# అనాలోచిత నిర్ణయాల వల్లే జనానికి నీటి కష్టాలు

**- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆగ్రహం**

**- ట్యాంకర్ యజమానుల సమస్యలపై చర్చలు**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి )**

నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో తమ సమస్యలను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దృష్టికి తీసుకెళ్లిన ట్యాంకర్ల యాజమానులు, డ్రైవర్లు కొత్త ఆంక్షలతో ప్రభుత్వం వేధిస్తోందని, అందువల్లే నీటి సరఫరాను ఆపేశామని డ్రైవర్లు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ట్యాంకర్ల యజమానులు, డ్రైవర్ల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు వెంటనే అధికారులతో మాట్లాడారు. ప్రభుత్వానికి, అధికారులకు ముందు చూపు లేకపోవడం వల్లే నీటి కొరత ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తేవడం, ట్యాంకర్లకు అదనంగా ఫీజులు కట్టాలని బెదిరించడం ఏంటని నిలదీశారు. పైగా ట్యాంకర్ల యజమానులు వేల రూపాయల డిపాజిట్లు కట్టాలని ఆంక్షలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. వేసవి పెరిగి నీటి కొరత ఏర్పడిన ఈ సమయంలో ఈ ఆంక్షలు ప్రజలకు మరిన్ని నీటి కష్టాలకు కారణం. అవు తోందన్నారు.ప్రభుత్వం, అధికారులు ముందుచూపుతో వ్యవహరిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ప్రభుత్వం నీటిని సరఫరా చేయకపోగా ప్రజలకు ప్రైవేట్ ట్యాంకర్లు అందుబాటులో లేకుండా చేయడం దారుణమని మండిపడ్డారు.ప్రభుత్వం చేయలేని పనిని ట్యాంకర్లు చేస్తుంటే అడ్డుకోవడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. వెంటనే ట్యాంకర్లపై ఒత్తిడి మానేసి ప్రజల నీటి కష్టాలను తొలగించాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ ప్రభుత్వం కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సాను కూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. మన రాష్ట్రాన్ని ఆధునిక రంగంలో అగ్రగామిగా నిలుపెందుకు మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చాలా కృషి చేస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల నుండి పెట్టుబడులని ఆకర్శించి హైదరాబాద్ మహా నగరాన్ని టెక్నాలజీ హబ్ మార్చడమే మన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ,ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు లక్ష్యం అన్నారు. మన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందాన్నారు. ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## రామకోటి రామరాజుకు ఆహ్వాన పత్రిక అందజేత

**– శ్రీ ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్**



**రాయపోల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:**

రామకోటి రామరాజు సేవలు అభినందనీయమని బల్లి శ్రీనివాస్ అన్నారు,సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుడు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజుకు మర్కుక్ మండలం అంగడి కిష్టాపూర్ లో కొలువైన శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలకు ఆహ్వానపత్రిక అందజేసిన ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ అనంతరం మాట్లాడుతూ మాట్లాడుతూ రామకోటి రామరాజు సేవలు అభినందనీయమని ప్రజలను భక్తి మార్గం వైపు వెళ్లే విధంగా రామకోటి నామాలను లెక్కింపజేస్తూ స్మరింపజేస్తూ, ఆధ్యాత్మిక చింతన కోసం రామకోటి రామరాజు చేస్తున్న కృషి అభినందనీయమని, భద్రాచలంలో సీతారామ కళ్యాణంలో ఉపయోగించే గోటి తలంబ్రాల వడ్లను వలిచే బృహత్తర కార్యక్రమం చేపట్టి పలువురి మన్ననలు పొందుతున్న రామకోటి రామరాజు మరో భక్త రామదాసుగా పేరు పొందుతున్నాడని అన్నారు. అంగడి కిష్టాపూర్‌లో పురాతన దేవాలయం శ్రీ ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు 26-02-2025 బుదవారం నుండి ప్రారంభమవుతాయని ఆ వేడుకల్లో పాల్గొన వలసిందిగా కోరుతూ రామకోటి రామరాజుకు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోఅంగడి కిష్టాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మీ రాములు గౌడ్, నాయకులు గడీల వెంకటేశం, మీసాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీని విజయవంతం చేయాలి



**జగదేవపూర్: ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

మండలంలో నిర్వహించే సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో యాదగిరి అన్నారు. మంగళవారం జగదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన 29 గ్రామాల్లో నాలుగు కోట్లతో చేపట్టిన పనులపై గ్రామాలలో సామాజిక తనిఖీని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాజిక తనిఖీ బృందం సభ్యులకు ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు అందుబాటులో ఉండి వారు అడిగిన రికార్డులను సమాచారాన్ని అందించాలని సూచించారు. అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు నివేదిక పై సమావేశం నిర్వహిస్తారని, అనంతరం మండల స్థాయి సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఖాజా మొహీనుద్దీన్, ఎస్ఆర్పి స్వామి, డిఆర్పీలు శిరీష, మమత, రాజు, అనిల్, ఏపీవో శైలజ తదితరులు ఉన్నారు.

# శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ లో ఫ్యామిలీ బ్లూమ్

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి )**



కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు బలంగా ఉన్నప్పుడే సామాజిక అనుబంధాలు దృఢంగా ఉంటాయని విద్యార్థుల్లో ఈ బంధాలని బలంగా నిర్మించే అవకాశం జన్మనిచ్చిన తల్లిదండ్రుల తర్వాతవిద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులకు మాత్రమే ఈ అవకాశం దక్కుతుందని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ అన్నారు.మంగళవారం నాడు శ్రీ చైతన్య హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్‌లో ఫ్యామిలీ బ్లూమ్ అనే కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు తీసుకొని వచ్చి విద్యార్థుల చేత తల్లిదండ్రుల పాదాలకు పుష్పార్చన చేయించి పాదపూజ గావించారు. నేటి రోజుల్లో తల్లిదండ్రుల గొప్పతనాన్ని గుర్తించకుండా టీవీలు కంప్యూటర్లు సెల్ ఫోన్లకు పరిమితమై బంధాలను మరిచిపోయి యాంత్రిక జీవితం గడుపుతున్న విద్యార్థులకు శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించి జన్మనిచ్చిన తల్లిదండ్రుల గొప్పదనాన్ని బిడ్డలకు తెలిసేలా మంచి కార్యక్రమానికి రూపం ఇచ్చారని తీవ్ర ఉద్వేగ్వానికి లోనై స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. చేయించారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ పాఠశాల తమ చుట్టూ ఉన్న మనుషుల మధ్య సంబంధాలను బాధ్యతలను ఇచ్చిపుచ్చుకునే గౌరవ మర్యాదలను నేర్పుతోందని సాంకేతిక కారణాలు ఆర్థిక సంబంధాలు మారుతున్న కొద్దీ తల్లిదండ్రులు పిల్లల మధ్య సహజంగానే వాటి ప్రభావం పడుతుందని ఈ నేపథ్యంలో పిల్లలు తమ ఆనందాలకు తల్లిదండ్రులు అడ్డుపడుతున్నారనే భావంతో మితిమీరిన స్వేచ్ఛను కావాలనుకోవడం జరుగుతుందన్నారు.ఈ మితిమీరిన స్వేచ్ఛ తమ పిల్లల భవిష్యత్తును ఎక్కడ దాకా తీసుకెళ్తుందోనని ఆందోళన తల్లిదండ్రుల్లో ఉంటుందని ఇలా పిల్లలు తల్లిదండ్రుల మధ్య ఉన్న సంఘర్షణ ఫలితంగా కుటుంబ సంబంధాలలో దూరాలు పెరగటం కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా క్షేమకరం కాదని అన్నారు. కాబట్టి పిల్లలు తమ పోషణ బాధ్యతల్ని చదువు సంధ్యలు చెప్పించడంలో తల్లితండ్రులు పడుతున్న ఇబ్బందులని అర్థం చేసుకొని వారి మార్గదర్శకత్వాన్ని స్వీకరించే విధంగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో తల్లిదండ్రుల మనసుల్ని గాయపరిచే చర్యలకు పూనుకోరాదని వారి గౌరవ ప్రతిష్టలను నిలబెట్టే విధంగా ఉండాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు వెంకట్ రెడ్డి,రవీందర్ రెడ్డి, కో ఆర్డినేటర్ రవి, శ్రీ చైతన్య పాఠశాల ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపల్ శ్రీమతి జె. కిరణ్మయి, డీన్ ఉమాకాంత్, ఇంచార్జ్ రాజశేఖర్, ఏవో శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా... టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**-హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర నేతలు**

**-మార్చి 25 వరకు సభ్యత్వ నమోదు.**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి )**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైంది. మార్చి 25వ తేదీ వరకు నెల రోజుల పాటు కొనసాగనున్న ఈ కార్యక్రమాన్ని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బి.బసవపున్నయ్య మంగళవారం ఉదయం హైదరాబాద్ లో లాంఛనంగా ప్రారంభించారు. ఫెడరేషన్ అనుబంధ హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొని హైదరాబాద్ జర్నలిస్టులకు సభ్యత్వం అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, సంఘానికి సభ్యత్వం బలమని, సభ్యులకు సంఘం అండగా ఉండడం అవసరమని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, దాడుల నివారణ, హక్కుల సాధనే ఫెడరేషన్ లక్ష్యమని, జర్నలిస్టుల సమస్యలపై బలమైన పోరాటాలు చేసే ఏకైక సంఘం ఫెడరేషన్ మాత్రమే అని అన్నారు. ఇతర జర్నలిస్టు సంఘాల పట్ల జర్నలిస్టుల్లో నమ్మక విశ్వాసం కోల్పోయారని, అవకాశవాదంతో ప్రభుత్వ పదవులు పొంది జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. అలాంటి సంఘాలను జర్నలిస్టులు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. జర్నలిస్టుల పక్షాన నిలిచిన పోరాడుతున్న ఏకైక సంఘం ఫెడరేషన్‌లో సభ్యులుగా చేరాలని మామిడి సోమయ్య జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు.ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య మాట్లాడుతూ, జర్నలిస్టులకు గత ప్రభుత్వం చేసిన మోసం ఏ ప్రభుత్వం చేయలేదని, పదేళ్లుగా ఎంతో మంది జర్నలిస్టులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ చేస్తున్న పోరాటాలకు జర్నలిస్టులంతా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, సంఘంలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్, హెచ్ యూజే అధ్యక్షుడు అరుణ్ కుమార్, కార్యదర్శి జగదీశ్వర్, పి.విజయ,హెచ్ యూజే నాయకులు నర్సింహ, వర్కాల కృష్ణ, సతీష్ ముదిరాజ్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**రాయపోల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:**



రాయపోల్ మండలం ముంగీసపల్లి గ్రామానికి చెందిన రాం సాగర్ ఫీల్డ్ అసిస్టెంట్ రామోళ్ళ శ్రీనివాస్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ సోమవారం సాయంత్రం మృతి చెందారు. వారిది నిరుపేద కుటుంబం కావడం,అంత్యక్రియలు చేయడానికి కూడా ఆర్థిక స్తోమత లేకపోవడం తో ఈ విషయం తెలుసుకున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిమండల అధ్యక్షులు అయ్యగళ్ళ రవి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి రూ. 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. శ్రీనివాస్ కు చిన్నతనం లోనే క్యాన్సర్ వ్యాధి సోకి ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం తో వారి కుటుంబం రోడ్డున పడింది. వారి కుటుంబానికి ఎవరైనా దాతలు అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందించి అండగా నిలవాలని మండల కమిటీ సభ్యులు,గ్రామస్తులు కోరుతున్నారు.ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకుంటే 8019767411 నెంబరకు ఫోన్ పే,గూగుల్ పే చేయాలని కోరుతున్నారు.సహాయం చేసిన వారిలో ఉపాధ్యక్షులు బందారం సంతోష్, జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి మల్లేశం, టెంకంపేట నర్సింలు,కొన్నింటి రాజు, గజ్వేల్ రామచంద్రం, పుర్ర నర్సింలు,తుడమ్ ప్రశాంత్, తుడుం నర్సింగరావు, శ్రీనివాస్ ఉషనగల్ల,మన్నే గణేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు సంఘటితం కావాలి

**– ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ**



**కొముర వెల్లి(ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులు సంఘటితం కావాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో వైశ్య సత్రంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రేణికుంట గణేష్ గుప్తా, యువజన విభాగం అధ్యక్షులు రాష్ట్రఅధ్యక్షులు ఇరుకుల్ల రామ కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అగిర్ వెంకటేష్, రాజకీయ కమిటీ చైర్మన్ చింతల రవి కుమార్ తో కలిసి జిల్లాలోని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మర్చి 04న జరిగే ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికలలో జిల్లాకు చెందిన 31 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తనకు ఓటు వేసి గెలించాలని కోరగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అమరావతి లక్ష్మినారాయణ కు ఓటు వేస్తామని హామీ ఇచ్చి సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర తాజా, మాజీ అధ్యక్షులు అమరావతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల ఐక్యతకు, అభివృద్ధికి, రాజకియంగా ఎంతో మంది నాయకులను తీర్చిదిద్దానని, ఉప్పల్ భగాయత్ లో ప్రభుత్వం స్థలం కేటాయించేందు తను కృషి చేశానని, దాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. తెలంగాణలోని ఆర్యవైశ్య మహాసభలో సభ్యత్వం పెంచానని, తాను గెలిచాక మరింత మంది సభ్యుల సభ్యత్వం సేకరించి పటిష్ట పరుస్తానని అన్నారు. అనంతరం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయిత రత్నకర్, జిల్లా అధ్యక్షులు తణుకు ఆంజనేయులు, మాజీ అధ్యక్షులు కాసం నవీన్ కుమార్, జిల్లా వ్యవస్థపాక కన్వీనర్ మంచాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హారినాథ్,జిల్లా కోశాధికారి మంకాల నవీన్ కుమార్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి గంప కృష్ణ మూర్తి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి మంకాల నాగరాణి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి తడక లింగ మూర్తి, జిల్లా యూత్ అధ్యక్షులు మంకాల నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు మాంకాల శంకర్ లింగం, మండల అధ్యక్షులు ఉప్పల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# స్వపరిపాలనతో విద్యపై శ్రద్ధ, స్వీయ అనుభవం పెరిగే అవకాశం

**– ఆకునూర్ పాఠశాల హెచ్ఎం మెడిచేల్మి అయోధ్య**



**చేర్యాల ప్రజాజ్యోతి :**

చేర్యాల మండలంలోని ఆకునూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, విద్యా శాఖ అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఈ ఒక్క రోజు విద్యార్థులు కనపర్చిన తీరు ఉపాధ్యాయులను, తల్లి తండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డీఈఓగా వ్యవహరించిన అందె అశ్వంత్ పాఠశాలను సందర్శించి రిజిస్ట్రార్ రికార్డులను పరిశీలించిన అనంతరం తరగతి గదులల్లో కి వెళ్లి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల పాత్ర వహించిన విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలోని మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెడిచేల్మి అయోధ్య మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ద్వారా విద్యతోపాటు, సమాజంలో ఏవిధంగా ఉండాలన్న విషయంలో స్వీయ అనుభవం ద్వారా విద్యార్థిని, విద్యార్థులు స్వయంగా తెలుసుకొని వారీ జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని అది నెరవేర్చుకునే విధంగా కృషి, పట్టుదలతో ముందుకు సాగాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల పాత్ర పోషించిన విద్యార్థులు మాట్లాడుతూ మేము ఒకరోజు తరగతులు చెప్పడానికి చాలా కష్టపడ్డామని మరి రోజు ఎంతో కష్టపడి మాకు మా ఉపాధ్యాయులు బోధిస్తున్నారని విషయాన్ని అనుభవంగా తెలుసుకున్నామని తెలియజేశారు. ఈ స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా మేము ఒక్కరోజు ఉపాధ్యాయులుగా ఉండటం వల్ల ఉపాధ్యాయు వృత్తి ఎంతో ఉన్నతమైనది అనుభవ పూర్వకంగా మేము తెలుసుకున్నామని నేటి నేడు పాల్గొన్న ఉపాధ్యాయవిద్యార్థులు తెలియజేశారు. తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ గా అందే అశ్వంత్, ఎంఈఓ గా గాంతుల శ్రీజ, హెచ్ఎం గా సూర వైష్ణవి, డీఈఓ కు అసిస్టెంట్‌గా ఇరుమల్ల రిషి వర్ధన్, షేక్ షాజహాన్, ఎంఈఓ కు అసిస్టెంట్‌గా కడారి శృతి, పీఈటీ లుగా తుంగ సాయి చరణ్, తిమ్మాపురం ప్రణయ్, ఉపాధ్యాయులుగా సూర మైథిలి, హుస్సేన్ బీ, జక్కు సహస్ర, అమరగొండ మోహన్, ఆరే స్నేహ, షేక్ ఇమ్రాన్, కడుదూరి స్పందన, అమరగొండ రితీష్, షేక్ మజ్మా, బందనకంటి వరుణ్, శనిగరం కార్తిక్, బక్కోని సాత్విక్, అటెండర్లుగా షేక్ రషీద్, షేక్ రిషాద్ లు వ్యవహరించారు. అనంతరం వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసీ చైర్పర్సన్ తోళ్ల రాజేశ్వరి, గౌరవ సభ్యులు అందె అశోక్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, సమ్మయ్య, ప్రేమ్ కుమార్, నరేష్, రాజయ్య, సరోజినీ దేవి, భవాని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులైన సూర రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ స్లిప్పుల పంపిణీ



**చిన్నకోదూర్, ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి):**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోర్డినేటర్ .కౌన్సిలర్ సాకి ఆనంద్ ,జిల్లా ప్రధానకార్యదర్శి షాబోద్దీన్ కలిసి పట్టభద్రుల ఓటర్ లిస్టులు 25 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు 27 వ తేదీ రోజున ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు ఓటు హక్కు కలిగి వున్నా ప్రతి పట్టభద్రులు తప్పకుండ వేయాలని కోరారు. ఓటు వేసే ముందు ఓటర్లకు ఏమన్నా సందేహాలు ఉంటే పోలింగ్ స్టేషన్ వద్ద అందుబాటులో వున్నా మా కార్యకర్తలను సంప్రదించలని కోరారు .ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం,ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ ,యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, వాసరి అజయ్,జిల్లా కార్యదర్శి జెల్ల అజయ్,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టపర్తి చందు, నక్క రాజు, తాళ్లపల్లి రాజు,బర్ల స్వామి,ఎగుర్ల రాములు,బత్తుల మల్లేశం, కూన శ్రీను,నాయకులు కనకరాజు, నముండ్ల వినోద్,కొమ్ము రాజు,మిట్టపల్లి మహేష్, కోనేటి కరుణాకర్, అరుకలా శ్రీకాంత్, జంగిటి బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలి



**జగదేవపూర్ : ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని తిగుల్ గ్రామ మాజీ సర్పంచ్ కప్పార భాను ప్రకాష్ రావు అన్నారు. మంగళ వారం జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం అని అన్నారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్క పట్టభద్రుడు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డికి 2వ నెంబర్ పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ దాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజు, శ్రీకొండపోచమ్మ డైరెక్టర్ కోట ఆశయ్య, నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండయ్య, మహేందర్ రెడ్డి ,జిల్లా మైనార్టీ నాయకులు ఆబ్బు, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ అభ్యర్థులను గెలిపించండి..

**– బీఎస్పీ నాయకుడు జోడుముంతల నవీన్..**

**జగదేవపూర్, ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)**



మెదక్–కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఈ నెల 27న జరగనున్న MLC ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులు ప్రసన్న హరికృష్ణ, యాట కారి సాయన్నలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని బీఎస్పీ నాయకుడు నవీన్ కోరారు. 90% బహుజనులు రాజులు కాలావనే ఉద్దేశంతోనే బీఎస్పీ ఏర్పడిందన్నారు. అందులో భాగంగానే ఈ ఎన్నికల్లో ఇద్దరు బీసీలకు టికెట్ ఇచ్చిందన్నారు. బీజేపీ కాంగ్రెస్ లకు బీసీ లపైన కపట ప్రేమ చూపిస్తుంది అన్నారు. రెండు పార్టీలు బీసీలకు టికెట్ ఇవ్వకపోవడమే దానికి నిదర్శయం అన్నారు.

# కుటుంబ సర్వేలో నమోదు కాని వారి వివరాలు నమోదు చేసుకువాలి



**చేర్యాల ప్రజాజ్యోతి**

చేర్యాల పట్టణ కేంద్రం లో మంగళవారం బీసీ కమిషనర్ మెంబర్ గారు బాలలక్ష్మీ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .కుటుంబ సర్వేలో నమోదు కాని వారి వివరాలు నమోదు చేసుకునే విధంగా అధికారులకు వారు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇమ్యునరేటర్లు ఆర్పీలు సూపర్వైజర్లు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు

# నిరుద్యోగులకు, ఉద్యోగులకు అండగా నిలుస్తా

**– పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి దేవునూరి రవీందర్**




**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

నిరుద్యోగులకు అండగా నిలుస్తా, వారి పక్షాన ప్రభుత్వంతో పోరాడుతానని ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి దేవుని రవీందర్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశం లో దేవునూరి రవీందర్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు ఉచితంగా న్యాయ సేవలు అందించానన్నారు. అదే విధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులు, ఉద్యోగుల పక్షాన పోరాడుతూ, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా కృషి చేస్తానన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం లో నిరుద్యోగులకు ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వంతో పోరాడి ఫ్యాక్టరీలు, ఇతర సంస్థలలో ఏర్పాటు చేసే విధానం కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ నిరుద్యోగ భృతిని కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తా న్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో పేద విద్యార్థులకు చదువుకొని అవకాశం కల్పించే విధానం పోరాడుతానన్నారు. పోటీ పరీక్షల్లో నిరుద్యోగులకు ఉచితంగా దరఖాస్తు చేసుకునే విధానం పోరాడు తానన్నారు. పట్టభద్రుల ఉద్యోగం పొందాక వారికి పెన్షన్ విషయంలో గానీ ఇలాంటి రాజీ లేకుండా ఉండే విధంగా పోరాడు తానన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ అమలు చేసే విధంగా మండలిలో తన గొంతును వినిపిస్తానన్నారు. 317 జీవో బాధితులకు అండగా ఉంటానన్నారు. నేను ఇచ్చిన హామీలన్నీ కచ్చితం గా నెరవేర్చు తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు, పట్టభద్రుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే నిరాహార దీక్షకు కూడా వెనకాడనన్నారు. అందువలన ఎమ్మెల్సీ నియోజక వర్గం లోని పట్టభద్రులు తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాదులు ఎర్ర సాగర్, రాజ లింగం, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 2న వనపర్తికి సీఎం రేవంత్ రాక

**– రూ. 1000 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం. రేవంత్ రెడ్డి,ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు**

**– వనపర్తిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదనలు సీఎంకు అందజేత**





**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**

వనపర్తి నియోజకవర్గంలో చేపట్టే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనల కార్యక్రమాలకు మార్చి 2న సీఎం. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి. దామోదర్ రాజ నర్సింహాలు రానున్నట్లు ఎమ్మెల్యే. మేఘా రెడ్డి వెల్లడించారు. మంగళవారం ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి. దామోదర్ రాజ నర్సింహాలను నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు.డాక్టర్ మల్లు రవి, వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డిలు వేరువేరుగా కలిశారు. ఈ సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రికి అందజేశారు. వనపర్తి జిల్లా ఆసుపత్రిలో 500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, అలాగే పెబ్బేరు పట్టణంలో 30 పడకల ఆసుపత్రికి సైతం శంకు స్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. మార్చ్ 2న ఆదివారం వనపర్తి నియోజకవర్గానికి రాష్ట్ర ముఖ్యమంత్రి. ఎనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి. దామోదర్ రాజనర్సింహాలు రానున్నారని, నియోజక వర్గంలో రూ.1000 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,భూమి పూజలు చేయనున్నట్లు ఎమ్మెల్యే.మేఘా రెడ్డి వెల్లడించారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్





**– ఆటోలకు త్వరలో నంబర్ కోడ్ ఇవ్వడం జరుగుతది.**

**– ప్యాసింజర్ల దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయరాదు.**

**– ప్యాసింజర్లను పరిమితికి మించి ఆటోలో ఎక్కించుకోరాదు.**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి25:**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు మంగళవారం సాయంత్రం ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అలాగే ప్యాసింజర్ల వద్ద ఎక్కువ చార్జ్ తీసుకోవడం జరుగుతుందని నా దృష్టికి వచ్చినందున ప్రతి ఒక్కరూ జిల్లా కేంద్రంలో ఒకే రేటు పై డబ్బులు తీసుకోవాలని సూచించారు. ఇకనుండి త్వరలో ప్రతి ఒక్క ఆటోకు ఆటో కోడ్ నెంబర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అలాగే ఆటోలలో స్కూల్ పిల్లల్ని లేదా ప్యాసింజర్లను, కూలీలను పరిమితికి మించి ఎక్కించుకోరాదని సూచించారు.ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తప్పకుండా యూనిఫామ్ ధరించాలని,సరే బజార్ తో పాటు పట్టణంలోని రద్దీ గల ప్రాంతాలలో ఎక్కుడ రోడ్డుపై ఆటోలు ఆపి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదని సూచించారు. టౌన్‌లో రష్ డ్రైవింగ్ చేయ రాదని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని వారికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు.అదేవిధంగా డ్రైవర్లకు టౌన్ లో డ్రైవింగ్ చేసే సమయంలో ఏమైనా సమస్యల ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. వారు సరప్ బజార్ రోడ్ కి వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని ఎస్పీ కోరారు. ఎస్పీ గారు అందుకు సరబ్ బజార్ వన్ వే చేయడం జరుగుతుందని ఎవరైనా వెళ్లాలనుకుంటే ఓల్డ్ బస్ స్టాండ్ నుంచి సరబ్ బజార్ రోడ్లోకి వెళ్లవచ్చు కానీ మెయిన్ చౌక్ నుండి సరబ్ బజార్ కి వెళ్లడానికి వీల్లేదని సూచించారు.వన్ వే ఆ రూట్లో వెళ్లడానికి అవకాశం ఇచ్చినందున ఎస్పీ గారికి ఆటో డ్రైవర్లంత కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, ఆర్ఐటిఓ మేఘ గాంధీ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం మండల అధ్యక్షునిగా -నక్క సుధాకర్

**వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి)**



చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన నక్క సుధాకర్ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ లో చిన్నంబావి మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమితులయ్యారు .ఈ మేరకు జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బి దర్గేష్ తెలియజేశారు .బి దర్గేష్ నక్క సుధాకర్ కు నియామక పత్రాన్ని అందజేశారు సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో వనపర్తి జిల్లా చిన్నంబావి మండల అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయంలో అవినీతిని బయటకు తీస్తూ సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు విద్యార్థులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# బీసీ సమాజ్ వనపర్తి జిల్లా కన్వీనర్ గా పలుస శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ):**



బీసీ సమాజ్ వనపర్తి జిల్లా కన్వీనర్ గా పలుస శ్రీనివాస్ గౌడ్‌ని నియమించారు. మంగళవారం పలుస శ్రీనివాస్ గౌడ్ బీసీ సమాజ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు సూర్యారావు నుంచి నియామక పత్రం అందుకున్నారు.బీసీ బావ జాల వ్యాప్తికి వనపర్తి జిల్లా మొత్తం కృషి చేసి భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ నియామక కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎం. శ్రీనివాస్ సాగర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వర్గ పోరుతో కుంటుపడుతున్న వనపర్తి అభివృద్ధి

**- బోగస్ శంకుస్థాపనలు చేయడం మాని.. ఆచరణలో చూపించండి**

**- మీడియా సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ**



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ):**

వనపర్తిలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మధ్య విభేదాలు భగ్గుమన్నాయని. బోగస్ శంకుస్థాపనలు చేయడం మాని ఆచరణలో చూపించాలని. కాంగ్రెస్ వర్గ పోరుతో వనపర్తిలో అభివృద్ధి కుంటు పడిందని బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. నారాయణ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఆధ్వర్యంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో మాటున అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం..హామీల అమలు గాలికి వదిలేసిందని మండిపడ్డారు.ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు పూర్తి చేస్తామని చెప్పి కేవలం 20 వేలకు పరిమితమయ్యారని.. హామీల అమలు చేతకాక రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని విమర్శించారు.

**బిఆర్ఎస్ కు పట్టిన గతి కాంగ్రెస్ కు తప్పదు:బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని.. కేసిఆర్ పాలనలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి కాకుండానే వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేసి శంకుస్థాపనల పేరిట హడావిడి చేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బి రెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు.మోటర్లు మునిగిపోయి కాలిపోయిన పట్టించుకోని కారణంగానే బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టారని.. కాంగ్రెస్ కూడా సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఆ నిర్లక్ష్య ఫలితమే ఎస్ఎల్బీసీ టన్నెల్లో పనిచేసే కార్మికులు మూడు రోజులుగా ఆచూకీ లేకపోయినా ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ధ్యాస తప్ప ప్రజల ప్రాణాల పైన లేదని విమర్శించారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో జమ్మూకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, సిక్కిం తదితర రాష్ట్రాలలో అత్యాధునిక సాంకేతికతతో టన్నెల్ నిర్మాణాలు పూర్తయి వినియోగంలోకి వచ్చాయని.. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే నేటి ప్రమాదానికి కారణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర మేల్కొని పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, ఉపాధ్యక్షులు బండారు కుమార స్వామి, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగపోగు కుమార్,పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న మాజీ మంత్రి



**అడ్డాకుల. ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

బి.ఆర్.ఎస్ పార్టీ అడ్డాకుల మండల సీనియర్ నాయకులు, మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు బి. తిరుపతి రెడ్డి, లక్ష్మీ సరితల ప్రథమ కుమారుడు శ్రీనాథ్ రెడ్డి, మేఘన రెడ్డిల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మంగళవారం మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, సింగిల్విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, జడ్పీ మాజీ కో ఆప్షన్ పొన్నకల్ మహిముద్, పెద్దమందడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేణు యాదవ్, అడ్డాకుల మండల మాజీ కో ఆప్షన్ ఖాజా గోరి, బిఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల మహిళా అధ్యక్షురాలు ఆవుల సుజాత, మాజీ సర్పంచ్ కోట్ల వెంకటేష్, నాయకులు త్యాట తిరుపతయ్య, దయాకర్, శ్రీధర్, భీమ్ రెడ్డి, రఘువర్ధన్, బొడ్డు రమేష్, కాటం శ్రీనివాస్ గౌడ్, మన్యం పాల్గొన్నారు.

# నేనుసైతం ఆధ్వర్యంలో పూజ సామాగ్రి పంపిణీ

**అడ్డాకుల, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం నేనుసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 116 దేవాలయాలకు 22 రకాల పూజ సామాగ్రి పంపిణీ చేసినట్లు సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ధూప, దీప, నైవేద్యానికి నోచుకోని శివాలయాలతో పాటు పలు పురాతన దేవాలయాలకు రెండు, మూడు నెలలకు సరిపడా పూజా సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. మహబూబ్ నగర్ పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా ఉన్న శివాలయంతో పాటు శెట్టి కాంప్లెక్స్ సమీపం లోని శివ ఆంజనేయస్వామి దేవాలయం, మోతినగర్ లోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ స్వామి, హనుమాన్, కాలభైరవ స్వామి దేవాలయం, రైల్వే స్టేషన్ సమీపంలోని శివ ఆంజనేయ స్వామి దేవాలయం, ఏనుగొండలోని హనుమాన్ దేవాలయం, భూత్పూరులోని ముని రంగ స్వామి దేవాలయం, మూసాపేట మండలంలోని శివాలయం, హనుమాన్ దేవాలయం, అయ్యప్ప స్వామి దేవాలయం, శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంతో పాటు శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో పూజ సామాగ్రిని పంపిణీ చేయడం జరిగిందని ప్రవీణ్ తెలిపారు.



అంతేకాకుండా మహబూబ్ నగర్ జిల్లాతో పాటు నారాయణ పేట, గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్ రంగారెడ్డి, నల్గొండ, వరంగల్, హైదరాబాద్, కరీంనగర్ తదితర జిల్లాలలో ఈ పూజ సామాగ్రిని పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొంగరి పవన్ కుమార్, దోమ శేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఆటో రాము, రాజేష్, శేఖర్, గడ్డం మయి, ఆస్కాని నరేందర్, కొంగరి శీను, రెయిన్ బో శ్రీనివాస్, ఈరన్న, కృష్ణారెడ్డి, పూజారులు రవీంద్ర చారి, భూషణ్, శంకరయ్య, ప్రవీణ్ లతో పాటు ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

## రామంచ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం




**చిన్నకోడూర్ ,ఫిబ్రవరి,25( ప్రజా జ్యోతి):**

మండల పరిధి రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఎంఈఓ యాదగిరిరెడ్డి .పాల్గొని విద్యార్థుల పనితీరును స్వయంగా పర్యవేక్షించి, పాఠశాల హెచ్ఎంగా బాధ్యతలు నిర్వర్తించిన అభిజ్ఞను అభినందించి తన పెన్నును బహుకరించాడు. సందర్భంగా డీఈఓ పి.జయ్, ఎంఇఓ ధనుష్, ప్రధానోపధ్యాయులు అభిజ్ఞ, కాంప్లెక్స్ హెచ్ఎం ఈశ్వర్, ఎంఎన్ఓ హరీష్, ఉపాధ్యాయులు తనుశ్రీ, అక్షిత, యోజిని, అనన్య, లక్ష్మణ్, మృణాళిని, శృతిక, సిరివెన్నెల, సిందూజ, ఆరాధ్య, ఉత్కర్ష, మహేశ్, వరుణ్ తేజ్, అరుణ్ కుమార్, రాము, ప్రసన్నాంజయ్ , ధనుష్లు వ్యవహరించగా .ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్, అమ్మ కమిటీ చైర్మన్ భారతమ్మ, ఉపాధ్యాయులు, సురేష్ కుమార్, వరప్రసాద్, లలిత, సునీత, నాగమణి, వాణి పర్యవేక్షించారు. పాఠశాల నిర్వహణతో పాటు బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలు

**జడ్చర్ల : ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**



జడ్చర్ల మండలంలో ని నెక్కొండ గ్రామంలో యూపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలను బోధించారు. స్వయం పరిపాలన దినోత్సవం లో అత్యున్నతమైన ప్రతిభను కనబరిచిన విద్యార్థులను చూసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మా పాఠశాల విద్యార్థులు తోటి విద్యార్థులకు చక్కగా బోధన పట్ల ప్రభుత్వ ఉపాధ్యాయులుగా మారే అవకాశాలు చాలా కనబడుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు అమూల్య చంద్రరేఖ పాల్గొన్నారు.

## 11వేల నానాలతో పరమశివుని అద్భుత చిత్రం రూపొందించి

**- భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు**

**- శివరాత్రి పండుగ ప్రత్యేకం నాణాల శివలింగం**

**రాయపోల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి**




శివరాత్రి పండుగ సందర్భంగా వినూతన ఆలోచనతో అన్ని రకాల నాణాలను ఉపయోగించి 2 రోజులు శ్రమించి శివలింగం, త్రిశూలం చిత్రాలను అద్భుతంగా రూపొందించి పూజలు నిర్వహించి మంగళవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి తన భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామ కోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శివుని ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదన్నారు. అలాంటి శివుణ్ణి శివరాత్రి రోజు ఉపవాస దీక్షతో, జాగరనలతో, భజనలతో, కీర్తనలతో వేడుకుంటారన్నారు. 30 సంవత్సరాలనుండి శివుని చిత్రాలు ఎన్నో చిత్రించానని తెలిపారు.

## పాఠశాలల్లో సౌకర్యాల పై ప్రత్యేక దృష్టి

**- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి**

**- అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్**



**రాయపోల్, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:**

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని శేరిపల్లి బందారం మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల కళాశాలను సందర్శించారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజంగానే పరీక్షలు అంటే భయం ఉంటుందని అనవసర భయాందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. క్రమ పద్ధతిలో చదువుకొని మంచి మార్కులు సాధించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. పదవ తరగతిలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థిలను సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పాఠశాల తరగతి గదుల నిర్వహణ, వంట సామాగ్రి, భోజన వసతుల ఏర్పాటు, నీటి సరఫరాను పరిశీలించారు. భోజనంలో గుడ్లు, క్యారెట్, బీట్రూట్, వంటివి తప్పనిసరిగా అందించాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రవంతి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసిల్దార్ చంద్రశేఖర రావు, మండల విద్యాధికారి కనకరాజు, ఏపీవో రాజు, పిఆర్ఏఈ రాం కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## నీళ్లు తాగి పార్టీకి పని చేశాం.ఖజానా ఆశించి కాదు

**- వలసవాదులతో పార్టీని నడిపితే భవిష్యత్తులో మనుగడ ఉండదు**

**- ప్రజా ఆశీస్సులతో పదవులు వస్తాయి కానీ చిన్నా రెడ్డిని విమర్శిస్తే రావు**

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.రాజేంద్రప్రసాద్ యాదవ్**



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**

అధికారంలోకి ఏ పార్టీ వచ్చిన నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం కోసం నీళ్లు తాగి పార్టీకి పని చేశామని...వలసవాదులతో పార్టీని నడిపితే భవిష్యత్తులో మనుగడ ఉండదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. రాజేంద్ర ప్రసాద్ యాదవ్ అభిప్రాయ పడ్డారు. మంగళవారం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఏ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించిన పెద్ద ఎత్తున కార్యక్రమాలను నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చామని అన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో చిన్నారెడ్డి జోడోయాత్ర, వరంగల్ డిక్లరేషన్, గ్రామ కమిటీలు, మండల కమిటీలు వేస్తూ నియోజక వర్గంలో ఒక్కొక్క ఇల్లు నాలుగైదు సార్లు తిరిగి పార్టీ క్యాడర్ ను పెంచారని, ఆ గ్రాఫ్ తోనే మెగా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. మీడియా సమావేశంలో గోపాల్ పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి చిన్నారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 2006లో జరిగిన గోపాల్ పేట ఎన్నికల్లో మండల కేంద్రంలో 16 ఎంపీటీసీ స్థానాల్లో 8 కాంగ్రెస్, 8 టిడిపి పార్టీ గెలిచాయని ఆ సమయంలో చిన్నారెడ్డి ప్రత్యేక చొరవతోనే గోపాల్పేట్ ఎంపీపీగా ప్రభావతి అయ్యారని గుర్తు చేశారు. సత్య శిలారెడ్డి సర్పంచ్గా పోటీ చేసే సమయంలో ఆయనకు పోటీగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారని,ఆ సమయంలో ఎలాగైనా సర్పంచ్గా గెలవాలని సహకరించాలని సత్యశిలా రెడ్డి చిన్నారెడ్డి కోరగా, సుధాకర్ రెడ్డిని విత్ డ్రా చేయించడంతో సత్యశీలా రెడ్డి సర్పంచిగా గెలిచారని గుర్తు చేశారు.ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వెళ్లేవారికి చిన్నారెడ్డి గురించి విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు. వనపర్తి లో కొందరు నాయకులు ఎవరి మెప్పు కోసం విమర్శిస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.చిన్నారెడ్డి ఒకే పార్టీ నమ్ముకొని బతుకుతున్నారని. మీ తీరుగా ఖజానా ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లే రకం కాదని హెచ్చరించారు. నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడటం పద్దతి కాదని.. స్థాయి దాటి మాట్లాడితే సహించమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటిసి. రాజేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్. శాంతన్న, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్.కృష్ణ,సేవదల్ మహిళా విభాగం నాయకురాలు చిట్టెమ్మ, లీలావతి, జయమ్మ, కదిరే రాములు, కోట్ల రవి, జనార్ధన్, ఎండి. బాబా, సమద్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితంగా బయటికి తీసుకురావడమే లక్ష్యం మంత్రుల బృందం

**- సహాయ చర్యలలో భాగస్వామ్యమైన శాఖలు, సంస్థలతో సమీక్ష సమావేశం**



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలు చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షితంగా తీసుకురావడానికి లక్ష్యంగా దేశంలో అందుబాటులో ఉన్న అత్యున్నతపరి జ్ఞానాన్ని ఉపయోగించు కొనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు లు స్పష్టం చేశారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలోని మంత్రులబృందం నేడు ఎస్ ఎల్ బి సి ప్రమాద సంఘటన స్థలాన్ని పరిశీలించి సహాయ కార్యక్రమాలను నేడు స్వయంగా అంచనా వేశారు. అనంతరం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణలు ప్రాజెక్ట్ స్థలంలోని జేపి కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి సహాయ కార్యక్రమాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రమాద సంఘటన జరిగిన విధానాన్నిరాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తోసహా సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ, ఈ సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వివిధ ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎస్.ఎల్బీ.సి సంఘటన స్థలంలో 40 నుండి 50 మీటర్ల మేర బురద నిండుకుందని తెలిపారు. ఈ దుర్ఘటనలో 42 మంది సురక్షితంగా బయటికి రాగా, 8 మంది లోపల చిక్కుకున్నారని వివరించారు. బురద నీటిని వెలికి తీయడానికి అన్ని ప్రయత్నాలను చేస్తున్నామని వివరించారు. ఎడమకాలువ టన్నెల్ లో 11 కిలోమీటర్ల తర్వాత నీటితో కలిగివుందని, అయినప్పటికీ 11 .5 కిలోమీటర్ల దూరం వరకు వివిధ ఏజెన్సీల రక్షణ బృందాలు వెళ్లగలిగాయని వివరించారు. 13 .50 కిలోమీటర్ల వద్ద టన్నెల్ బోరింగ్ మిషన్ (టీ.బీ.ఎం ) ఉందని, అక్కడికి వెళ్లే ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నామని అన్నారు. ఇక్కడినుండి ఎయిర్ సప్లై పైప్ లైన్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమైనదని అన్నారు. సొరంగంలో ఎంత దూరం వరకు బురద, నీరు ఉందనేది జీ.ఎస్.ఐ., ఎం.జీ.ఆర్.ఐ లు అధ్యయనం చేస్తున్నాయని వెల్లడించారు. చివరి 40 మీటర్లలో నీరు, బురద మట్టి తో ఉందని ఏవిధమైన రాళ్లు, ఇతర ఘన పదార్థాలు ఉన్నట్టు కనిపించడం లేదని స్పష్టం చేశారు. 15 అడుగుల ఎత్తులో, 200 మీటర్ల వరకు ఈ బురద ఉందని అన్నారు. ప్రస్తుతం టన్నెల్ లో 10 వేల ఘన పుటడుగుల (క్యూబిక్ మీటర్లు) బురద ఉందని ప్రాథమికంగా అంచనా వేశామని, ఈ బురదనీటిని బయటికి తీయడమే ప్రధాన సవాలుగా ఉందని పేర్కొన్నారు. కన్వేయర్ బెల్ట్ కు మరమత్తులు జరుగుతున్నాయని, ఈ కన్వేయర్ బెల్ట్కు రేపు సాయంత్రం లేదా ఎల్లుండి లోగా మరమత్తులు పూర్తవుతాయని తెలిపారు. ఈ కన్వేయర్ బెల్ట్ ద్వారా గంటకు 800 టన్నుల ఘణపుటడుల బురదను బయటికి తీయ వచ్చని అన్నారు. వీటిని మరింత త్వరిత గతిన వెలికి తీయడానికి అక్కడికి వెళ్లగలిగే జేసీపీలను తీసుకు పోయేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. టన్నెల్ లో గంటకు 3600 నుండి 5000 లీటర్ల ఊట నీరు వస్తుందని తెలిపారు. లోపలినుండి నీటితోపాటు, బురదను కూడా బయటికి తీయడానికి ఒకే పైప్ లైన్ వినియోగించనున్నామని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణా శాఖ స్పెషల్ సి.ఎస్. అర్వింద్ కుమార్ ఎస్ పి డి ఎస్ ఎల్ సీఎండీ ముషరాఫ్ అలీ, స్పెషల్ ఆఫీసర్ ఈ. శ్రీధర్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, చౌహాన్, ఎల్ ఎన్ టి టన్నెల్ రంగ నిపుణులు క్రిస్ కూపర్, రాబిన్స్ కంపెనీ ప్రతినిధి గ్రేన్ మేకర్త్, ఉత్తరాకండ్ లో ఇలాంటి దుర్ఘటనలో రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించిన నిపుణుల బృందం, జేపీ కి చెందిన పంకజ్ గౌర్, నేవీ కి చెందిన మరికోస్, ప్రసాద్, ఆర్మీ కల్నల్ వికాస్, కల్నల్ సురేష్, మోర్త్ డైరెక్టర్ అన్షు కల్కు, ఎన్ డి ఆర్ ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, అగ్నిమాపక శాఖ రీజినల్ ఫైయిర్ ఆఫీసర్ సుధాకర్ రావు, హైడ్రా కు చెందిన ఎస్ సి సి ఎల్ అధికారి సదానందం,, ఉత్తర కాశీ టన్నెల్ రెస్క్యూ ర్యాట్ మైనర్స్ గ్రూప్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి, నవయుగ కు చెందిన జే వి ఎల్ ఎం కుమార్, ఇతర ఉన్నతాధికారుల బృందం హాజరయ్యారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా చాడ వెంకటరెడ్డి పిలుపు

**కోహెడ, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సిపిఐ మద్దతు పొందిన కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కోహెడ మండలంలోని సింగరాయ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, దేశంలో మతోన్మాద రాజకీయాలు పెరిగిపోతున్నాయని, మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరిచే విధంగా ప్రైవేట్ సంస్థలకు ప్రోత్సాహం ఇస్తోందని విమర్శించారు. అదానీ, అంబానీలకు ప్రభుత్వ ఆస్తులు బహూకరిస్తూ దేశ సంపదను కొద్ది మంది కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**బీజేపీ అభ్యర్థిని ఓడించాలి**

ఈ పరిస్థితుల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్న అభ్యర్థులను ఓడించడం ప్రజాస్వామ్య రక్షణకు అత్యవసరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి పట్టభద్రుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని, ఆయన విజయం ఉపాధ్యాయులు, విద్యార్థులకు మేలును తెస్తుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అనుకూలంగా పాలన కొనసాగిస్తోందని, అందుకే నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



**టీఆర్ఎస్ – బీజేపీ చీకటి ఒప్పందం**

ఈ సందర్భంగా టీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని కూడా ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. గత పది సంవత్సరాల పాటు తెలంగాణను పాలించిన టీఆర్ఎస్ ఇప్పుడు తమ అభ్యర్థిని నిలపకుండా బీజేపీకి పరోక్ష మద్దతు ఇస్తోందని ఆరోపించారు. ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఈ చీకటి ఒప్పందాన్ని పట్టభద్రులు గుర్తించి, నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపే మల్లేష్, జిల్లా నాయకులు బోయిని అశోక్, అందె స్వామి, కనుకుంట్ల శంకర్, మండల కార్యదర్శి ముంజ గోపి, జాక్ హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ కవ్వా లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, డైరెక్టర్ యదలాపురం తిరుపతి, జాక్ సభ్యులు ఇల్లందు లక్ష్మణ్ గౌడ్, ప్రకాష్, అయిల్ని ప్రసాద్, బోనగిరి శంకర్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్, సీనియర్ సిపిఐ నాయకులు తాళ్లపల్లి ఎల్లయ్య గౌడ్, బండారి లక్ష్మణ్, గద్దం చంద్రయ్య, సత్తయ్య, గాజుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

**సిద్దిపేట ప్రజాజ్యోతి :**

మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపొందడం ఖాయమని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సిద్దిపేటలో కరీంనగర్ కు వెళ్తున్న టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఎల్లమ్మ దేవాలయంలో రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. తొలిసారిగా సిద్దిపేటకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ రావడంతో సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి బి ఆర్ ఎస్ చీకటి ఒప్పందం వల్లే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. అడ్డదారిలో గెలిచేందుకు బిజెపి బిఆర్ఎస్ నాయకులు ఓటర్లను మతం పేరిట ప్రభావితం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ఏం చేసిందని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కాంగ్రెస్ పార్టీ వైపే ప్రజలు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్



ప్రభుత్వంలో ఉందని నిరుద్యోగులకు పట్టభద్రులకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే అన్ని పరిష్కరించు కుందామని అన్నారు. తప్పుదారి ఓటు వేస్తే ఆరేళ్ల బాధపడాల్సి వస్తుందని కాబట్టి అందరూ పట్టభద్రులు ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

# దత్తగిరిలో రుద్ర యజ్ఞం నేడు లక్ష పుష్పార్చన

**జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

జిల్లాలోని ఆధ్యాత్మిక క్షేత్రమైన బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం లో బుధవారం మహాశివరాత్రి సందర్భం గా మంగళవారం 12 జ్యోతిర్లింగాల ఆలయంలో గణపతి పూజ, గోపూజ, రుద్ర యజ్ఞం ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు, అర్చకులు వేద మంత్రాల మధ్య బర్దిపూర్ ఆలయ పరిసరాలు శివ నామస్మరణతో మార్మోగింది. మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రుద్ర యజ్ఞం పూర్ణాహుతి, లింగోద్భవ సమయం 12 గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ 1008 మహా మండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహా రాజ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, నందిని గిరి మాత, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దేశెట్టి పాటిల్, ఆశ్రమ వాసులు కోట సురేఖ, అనిత, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ విద్యా బోధన

**-కళాశాల 55వ వార్షికోత్సవ వేడుకలు.**




**జగదేవపూర్: ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ బడులు, కళాశాలల్లోనే ఉత్తమ విద్య బోధన అందుతుందని జగదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బానోతు రాజన్న, మండల విద్యాధికారి మాధవరెడ్డిలు అన్నారు. మంగళవారం ప్రభుత్వ కళాశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. జగదేవపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల ఏర్పడి 55 సంవత్సరాలు కావొస్తుందని అన్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ కళాశాలలో వేలాదిమంది విద్యార్థులు ఇక్కడ చదువుకొని కలెక్టర్లుగా, అధ్యాపకులుగా, డాక్టర్లు , ఉపాధ్యాయులుగా, ఇంజనీర్లుగా, గొప్ప గొప్ప రాజకీయ నాయకులుగా వివిధ రంగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. ఇంత గొప్ప చరిత్ర కలిగిన ఈ ప్రభుత్వ కళాశాలలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టంగా భావించాలన్నారు. కళాశాల వయస్సు (టీనేజ్ )అనేది సంక్లిష్టమైనదని ఈ వయసులో గొప్ప లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా కృషి చేస్తే సాధించలేనిది ఏది ఉండదని గుర్తించాలన్నారు. అదేవిధంగా లక్ష్యాన్ని ఎంచుకోక చెడు వ్యసనాలకు అలవాటు పడితే భవిష్యత్తు అంధకారం అవుతుందని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులు శ్రద్ధతో ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించి సమాజంలో గుర్తింపు పొంది,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జగదేవపూర్, మునిగడప కాంప్లెక్స్ హెచ్ఎంలు సైదులు, కనకయ్య, కేజీబీవీ గంధమాల హై స్కూల్, తీగుల్ ఉన్నత పాఠశాల హెచ్ఎంలు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జగదేవపూర్‌లో చికెన్ మేళ..

**జగదేవపూర్: ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి)**



మండల కేంద్రంలోని జగదేవపూర్ లో ఎల్లమ్మ దేవాలయం వద్ద మంగళవారం వెంకటేశ్వర హ్యాచరీస్ ఆధ్వర్యంలో చికెన్ మేళను నిర్వహించారు. చికెన్‌తో వివిధ రకాలుగా తయారుచేసి వినియోగ దారులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మార్కెటింగ్ జోనల్ మేనేజర్ సెంథిల్ కుమార్ మాట్లాడుతూ చికెన్ తినడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ఎటువంటి హాని జరగదని, ఎన్నో పోషకాహారాలు కలిగిన చికెన్, ఎగ్ తినడం వల్ల మంచి ఆరోగ్యం పొందవచ్చని సూచించారు. ఇటీవల చికెన్ తినడం వల్ల బర్డ్ ఫ్లూ వస్తుందనే పుకార్లను నమ్మకుండా ఉండేందుకే మండల కేంద్రంలో చికెన్, ఎగ్ మేళా నిర్వహించి పలు రకాల వంటలను కబాబ్ ఫ్రై, చికెన్, బాయిల్డ్ ఎగ్స్ తాము తినడంతో పాటు ప్రజలకు అందించామని తెలిపారు. చికెన్, ఎగ్స్ ని 100 డిగ్రీ సెంటీగ్రేడ్ వద్ద బాయిల్ చేయడం వల్ల ఎటువంటి వైరస్ వ్యాప్తి చెందదని ప్రత్యక్షంగా నిరూపించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ బ్రాంచ్ మేనేజర్ కనక రెడ్డి, జగదేవపూర్ మండల వెంకటేశ్వర హేచరీస్ ట్రేడర్స్ మల్లేశం,బాల్ రెడ్డి, రాములు, రవి తదితరులు పాల్గొన్నారు.

## నరేందర్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలి

**–చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



**తోగుట ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి):**

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి నీ బారి మెజారిటీతో గెలిపియాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. పీసీసీ ఉపాధ్యక్షులు సాంబయ్యతో కలిసి. మంగళవారం రోజున రాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయనకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సర్కార్ ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేయిల ఉద్యోగాలు భర్తీ చేసినట్లుగా రాబోయే రోజుల్లో మరిన్ని ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగుల అండగా సర్కారు ఉంటుందా అన్నారు నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ లతా నరేందర్ రెడ్డి. మాజీ సర్పంచ్ విజయ రెడ్డి. పాగాల కొండల్ రెడ్డి. నాయకులు మహిపాల్ రెడ్డి ప్రసాద్ రెడ్డి. జీడిపల్లి స్వామి. భరత్.తో తదితరులు పాల్గొన్నారు

## చెరువులో పడి వ్యక్తి మృతి అనుమానస్పదంగా ఉందని భార్య పిర్యాదు...



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 25.**

చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వెల్దుర్తి మండలం లోని అందుగులపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అక్కమొల్ల గణేష్ తండ్రి చంద్రయ్య 40సం" సోమవారం మధ్యాహ్నం మధ్యాహ్నం 11 గంటలకు పొలం వద్దకు వెళ్లి వస్తానని భార్యతో చెప్పి, రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో, ఆందోళనకు గురైన భార్య తన మరిది శ్రీనుతో కలిసి రాత్రి రెండు గంటలకు భర్త ఆచూకీ కోసం గ్రామంలో వెతకగా ఆచూకీ లభించక పోవడంతో, మంగళవారం పొద్దున భార్య మహేశ్వరి పొలం వద్దకు వెళ్లి చూడగా, చెరువులో తన భర్త శవమై కనిపించాడని, నా భర్త గణేష్ మరణం అనుమాన స్పదంగా ఉందని మంగళవారం వెల్దుర్తి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.ఈ సంఘటన కు సంబంధించి చట్ట రీత్యా చర్యలు తీసుకొనగలరని మృతుని భార్య పరమేశ్వరి పోలీసులను కోరారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు

# విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు

**అల్లాదుర్గం ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి)**




అల్లాదుర్గం.. ప్రతి విద్యార్థి క్రమ శిక్షణతో చదవాలని, విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, మండల విద్యాధికారి ధనుంజయ్, కళాశాల ప్రిన్సిపాల్ తుకారం,లు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 24వ వార్షికోత్సవంతో పాటు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని కష్టపడి చదువును ఇష్టంతో చదవాలని సూచించారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగా వినాలని, సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. పిల్లలు ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, వారు కన్నా కలలను నిజం చేసేందుకు విద్యార్థులు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ప్రేరణ కలిగించే సందేశాలు, పరీక్షలలో పాటించవలసిన మెలుకువలు గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి నర్సింహారెడ్డి, జగిరాల ప్రధానో పాధ్యాయులు రవీందర్, అధ్యాపకులు అధ్యాపకులు శ్యామ్ రావు, రవికుమార్, శివ కుమార్, రవీందర్, ప్రవీణ్, గీత, శ్రీకాంత్, ఇబ్బంది జ్ఞానేశ్వర్ అరుంధతి హేమలత శంకరయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వార్షికోత్సవ వీడుకోలు సమావేశం

**కొడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25**




మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థుల వార్షికోత్సవ వీడుకోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య అధ్యక్షతన కొనసాగింది. మొదట సరస్వతి అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఇటు కళాశాలకు అటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. విద్యార్థులు చదువు పైన గౌరవం, క్రమశిక్షణతో ఉన్నప్పుడే చదువుల్లో రాణించగలరని అన్నారు. అంతే కాకుండా ఇంటర్ విద్య ఎంతో ముఖ్యమైనదని ఈ విద్యనే పై చదువులకు ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ఈ సంవత్సరం జరగబోయే వార్షిక పరీక్షలలో పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉంచుతున్నట్లు ఈ సందర్భంగా విద్యార్థులకు తెలిపారు. కావున విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలు జాగ్రత్తగా రాయవలసిందిగా సూచించారు. విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు భోజన విషయంలో ఇబ్బందులు పడుతుండడంతో ఈ విషయాన్ని ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకుపోగా ప్రభుత్వం వచ్చే సంవత్సరంగాను మధ్యాహ్న భోజన పథకం తప్పక అమలు చేయడం జరుగతుందని విద్యా కమిషనర్ తెలిపినట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ సంవత్సరం జరగబోయే ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఇంజనీరింగ్ , మెడికల్ , సివిల్స్ మరియు సీఏ లకు సంబంధించి హైదరాబాద్ లోఉచిత కోచింగులు ఇప్పిస్తానని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హామీ ఇచ్చినట్లు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుబ్బయ్య తెలిపారు. అనంతరం గత సంవత్సరం మార్చ్ 2024 లో జరిగిన వార్షిక పరీక్షలలో టాప్ మార్కులు సాధించిన విద్యార్థి విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులను ప్రధానం చేశారు. ఇందులో భాగంగా మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపుకు చెందిన శృతి కీర్తన కు 441/470, సింధుజకు 401/470, బీసీకి చెందిన షేక్ మెహ్రెన్ కు 392/440, కే సంధ్య 402/440, సిఇసి కు చెందిన సాయి తేజ 390/440 కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం కళాశాల మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు డీజే ఆట పాటల తో సంతోషంగా నృత్యులు. మొదటి సంవత్సరం విద్యార్థి విద్యార్థులు రెండవ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు భావోద్వేగాల మధ్య వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ గిరిధర్ రావు, మణికాంత్, సురేంద రెడ్డి భాస్కర్, చంద్రయ్య , శ్రీనివాస్ గౌడ్, దుర్గయ్య ,లక్ష్మారెడ్డి, షబ్బీర్, జానకి, లత , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఏమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

**– ఏఐసీసీ కార్యదర్శి విశ్వానాథన్**

**కొల్చారం (ప్రజాజ్యోతి)**



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజి రెడ్డి, మెదక్ మాజీ ఏమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ అన్నారు . మంగళవారం నాడు కొల్చారం మండలం పొత్తంశెట్టిపల్లి టీ జంక్షన్ వద్ద మండల పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ అధ్వర్యం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విశ్వానాథన్ తో పాటు నేతలు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి, నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అన్నారు.ఏమ్మెల్సీ అభ్యర్థి ని నరేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు మహేశ్వర్ రెడ్డి,దేవన్నగారి శేఖర్, ఘజిని వెంకట్ గౌడ్, మన్నే శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, గొండ కృష్ణ, అశోక్,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ కార్యదర్శి నీ మర్యాదపూర్వకంగా కలిసిన నవీన్ గుప్తా

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 25:**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ,తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మెదక్, కరీంనగర్, నిజామాబాద్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి ఇన్చార్జిగా తెలంగాణకు వచ్చిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఏఐసీసీ కార్యదర్శి పిసి విశ్వనాధ్ ను మెదక్ జిల్లా శివ్వంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి యువ నాయకులు అవసరమని ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ అక్కడ ఉన్న వారితో మాట్లాడుతూ అన్నారు. యువ నాయకుడైన పులిమామిడి నవీన్ గుప్తా ఏఐసీసీ కార్యదర్శి కలిసిన సమయంలో ఆయనతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటున్న యువ నాయకులు నవీన్ గుప్తాను ఏఐసీసీ కార్యదర్శి , పిసి విశ్వనాథ్ ప్రత్యేకంగా అభినందించారు.



# గత పదేళ్ల పాలనలో నిర్లక్ష్యానికి గురైన గ్రంథాలయాలు

- పెద్ద శంకరంపేట గ్రంథాలయానికి కావలసిన సౌకర్యాలను అందిస్తాం..
- మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి..

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**





మంగళవారం పెద్ద శంకరంపేట గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ఆకస్మిక తనిఖీ చేసి గ్రంథాలయం లోని సమస్యలను పాఠకులకు అడిగి తెలుసుకున్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అవసర భవాని తోపాటు పాత్రికేయులతో నిర్వహించిన సమావేశంలో శంకరంపేట గ్రంథాలయానికి కాంపౌండ్ వాల్ గెట్ నిర్మాణం అతి త్వరలో పూర్తి చేస్తామని. పాఠకులకు ఇబ్బంది కలగ కుండా వాష్రూమ్ నిర్మాణంతో పాటు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మించి పాఠకులకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాల ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని 57 వేల ఉద్యోగాలను వేసి నోటిఫికేషన్ లో భర్తీ చేశారని అన్నారు. పోటీ పరీక్షల కోసం చదువుకునే విద్యార్థులకు పెద్ద శంకరం పేట గ్రంథాలయంలో కావలసిన పుస్తకాలు కొత్త ఫర్నిచర్ 15 రోజుల్లోగా అందిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాల అవుసుల భవాని.. నరసింహ చారి. హరికిషన్ గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో నే ఉద్యోగాల కల్పన సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించండి
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 25:**



మెదక్ కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి, ఆల్ ఫోర్స్, నరేందర్ రెడ్డికి మద్దతుగా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, సూచన మేరకు శివ్వంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త ఆధ్వర్యంలో మొదటి ప్రాధాన్యత ఓటును నరేందర్ రెడ్డి కి వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇవ్వలేని ఉద్యోగాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం 13 నెల పాలనలోనే 55వేల ఉద్యోగాలు ఇచ్చిన సంగతి గుర్తు చేస్తూ, మరిన్ని ఉద్యోగాల కల్పన కొరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని నవీన్ గుప్తా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్,బిజిలిపురం సత్తయ్య, వంజరి గౌరీ శంకర్,కమలయ్య గారి వెంకటేష్,బాసంపల్లి ప్రభులింగం గౌడ్,దేవుని బోయిన కృష్ణ,మెతుకు మల్లేష్,కమ్మరి ఆచారి,వర్రె మల్లేష్ యాదవ్, షేక్ అలీ,బిస్కుంద నాగేష్,ఇసారపు రాజు గౌడ్,ఇసారపు శ్రీనివాస్ గౌడ్, ఆంజనేయులు,బిస్కుంద సంతోష్ కుమార్,మహమ్మద్ షబ్బీర్ పాషా, మహేష్ యాదవ్,మ్యాస నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన 42 మందికి జరిమానా: ఎస్సై వెంకట్ రెడ్డి



**సిర్గాపూర్ ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి వివిధ కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన మొత్తం నలభై రెండు మందికి యాభై వెయ్యిల రూపాయలు జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణ్ ఖేడ్ జడ్జి ఎమ్. శ్రీధర్ మందని జరిమానా విధించారు. ఎవరైనా తాగి రెండో సారి వాహనాలు నడిపి పట్టుబడితే జైలుకు పంపిస్తామని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్రీయ బాల్ స్వస్త్య కంటి పరీక్షలు



**సిర్గాపూర్ ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి) :**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రీయ బాల్ స్వస్త్య కంటి పరీక్ష కార్యక్రమం నిర్వహించారు. సిర్గాపూర్ కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.కానీశ్రీ, ఎంఒ డాక్టర్ మురళి, పిఎంఒ మజీద్ ఫార్మలిస్ట్, మధుకర్ గౌడ్, ఏఎన్ఎం స్వప్న పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం ఖాయం

- ఏఐసీసీ కార్యదర్శి పిసి విష్ణు నాథ్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25**



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ఏఐసీసీ కార్యదర్శి పీసీ విష్ణు నాథ్ అన్నారు మంగళ వారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భం గా విష్ణునాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు మండల ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ స్వాముల మహాపడి పూజా కార్యక్రమం



జహీరాబాద్, ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని శ్రీ కైలాగిరి శివాలయంలో శివస్వాముల మహాపడి పూజ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం శివస్వాములచే ఇరుముడి కట్టించి అనంతరం పూజారులు గణేష్ స్వామి, నందు స్వాముల ఆధ్వర్యంలో ఈ పడి పూజ్య కార్యక్రమం కొన సాగించారు. శివనామా స్మరణంతో శివాలయం మారుమోగింది. ఆర్కెస్ట్రా భజన మండలిచే భజన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ స్వాముల మహా పాడిపూజ్య కార్యక్రమానికి భక్తులు జహీరాబాద్ ప్రాంతము నుండి కాకుండా వివిధ గ్రామాల నుండి వచ్చి మహాపడి పడి పూజ్య కార్యక్రమంలో పాల్గొని ఆ శివుని దర్శించుకున్నారు. సాయంత్రం శివ స్వాములు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు ప్రేమ్ స్వామి, మల్లు స్వామి, ప్రదీప్, హరికృష, నాగేష్, కన్న, రవి కుమార్, ఆకాష్, నరేష్, కారె నాగు, అప్పు, కృష్ణ, వంశీ, శివ సమోసా, ప్రశాంత్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిక్స్ బుల్ బోలార్డ్ తో ప్రమాదాల నివారణ

**- జాతీయ రహదారిపై స్ప్రింగ్ బోలార్డ్ ఏర్పాటు**

**- కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ రెడ్డి**



కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 25

జాతీయ రహదారిపై పిక్స్ బుల్ బోలార్డ్ ఏర్పాటు తో ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ రంజిత్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం జాతీయ రహదారి 765 d పై జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి ఆదేశాల మేరకు రహదారిపై ప్రమాదాల జరిగే ప్రాంతాలను గుర్తించి రోడ్డు మధ్యలో ఫిక్స్ బుల్ బో లార్డ్ స్ప్రింగ్ బోలర్డు ఏర్పాటు చేయడం జరిగిందని దీంతో ప్రమాదాలను కొంతమేరకు నివారించవచ్చని ఎస్ఐ రంజిత్ రెడ్డి తెలిపారు వాహనదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహా శివరాత్రికి దారులన్నీ ఏడుపాయలకే ఏర్పాట్లలో నిమఘ్నమైన జిల్లా యాంత్రాంగం

**- పటిష్ట నిఘా ఏర్పాటు చేసిన ఎస్పీ**

మెదక్ ప్రతినిధి, (ప్రజాజ్యోతి )



తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం ఏడుపాయల జాతర మహాశివరాత్రి బుధవారం ప్రారంభంకానుంది. ఈ జాతర మూడు రోజుల పాటు జరుగనుంది. జాతరకు సుమారు 10 లక్షలపై చిలుకు భక్తులు వస్తారన్న అంచనాతో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. తెలంగాణ జిల్లాలతో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు తరలిరానున్నారు. ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి నదిలో స్థానాలు చేసేటప్పుడు ఆపరిచిత వ్యక్తులను నమ్మి వారికి వస్తువులు అప్పగించరాదు. స్నానానికి వెళ్ళేటప్పుడు తమకు సంబందించిన వారికే వస్తువులకు అప్పగించి నదిలో దిగాలి. జాతరకు వచ్చే టప్పుడు విలువైన



నగలు వస్తువులు వెంట తెచ్చుకోకుండా ఉంటే బాగుంటుంది. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌక ర్యార్థం జిల్లా యంత్రాంగం యుద్ధ ప్రాతిపది కన తగు ఏర్పాట్లలో నిమ్నం అయ్యిందని, లక్షల్లో సంఖ్యల్లో భక్తులు రానునందున తగిన ఏర్పాట్లు తాగునీరు, మెడికల్ క్యాంప్లు సౌక ర్యాలు కల్పించాం.

## ప్రజలపై మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లపుడు ఉండాలి

**- శివ నామస్మరణ ముక్తికి, మోక్షానికి సరైన మార్గం**

**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ కళ్యాణి నగర్, ఫతేనగర్ డివిజన్ లోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయంలో, కూకట్ పల్లి లోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవస్థానంలలో నిర్వహిచిన స్వామివారి కల్యాణ మహోత్సవానికి ఆలయకమిటీల ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛరణలతో మధ్య అంగరంగ వైభవంగా కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు సత్యం శ్రీరంగం ని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పారెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ హరిచంద్, మాజీ కార్పొరేటర్ కృష్ణగౌడ్, కంచి మహేందర్, ఫతేనగర్



డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్ ముదిరాజ్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, రాజు ముదిరాజ్, బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ లు నరసింహారావు, నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు వరహాల స్వామి, గుండ జ్యోతి, భాస్కర్, వెంకట్ రావు, శ్రీమతి శారద, శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్టే ప్రసన్న కుమార్, మహేందర్, శేఖర్ గజానంద్,హేమంత్, రాము గౌడ్, ప్రసన్న, భక్తులు, స్థానిక కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**- వివిధ గ్రామాల్లో సిసి రోడ్లు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**

చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):

గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్ (నాంచేరీ) గ్రామంలో 10 లక్షల నిధులు, ఖానాపూర్ గ్రామంలో 15 లక్షల నిధులు, రేగడి ఘనాపూర్ గ్రామంలో 15 లక్షల నిధులతో సిసి రోడ్ పనులకు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలలో అంతర్గత రోడ్ల నిర్మాణానికి



అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు. అలాగే గ్రామంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. గ్రామాలలోని సమస్యలను ఒక్కటిగా పరిష్కరిస్తూ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. అలాగే గ్రామాలలో సమస్యలను ప్రజల నుంచి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ తిప్పని రామ్ రెడ్డి, దవాల్ గారి గోపాల్ రెడ్డి, నర్సింలు, జహంగీర్, పడాల ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, విజయ్, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు పూర్తయిన ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**-ఎమ్మెల్సీ ఎన్నికలకు మైక్రో అబ్సర్వర్‌లు, ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మూడవ విడత మైక్రో అబ్సర్వర్, ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ (యాదృచ్చిక పక్రియ) కలెక్టర్ కార్యాలయములో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆధ్వర్యంలో జిల్లా అధికారులు మంగళవారం పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి మాట్లాడారు. ఈ నెల 27న జరిగే శాసన మండలి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల పోలింగ్ కోసం సంగారెడ్డి జిల్లాలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. మైక్రో అబ్సర్వర్ లు,ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి అయినదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. శాసనమండలి పట్టభద్రుల నియోజవర్గానికి సంబంధించి జిల్లాలో 25652 మంది ఓటర్లు ఉండగా, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2690 మంది ఉన్నారని వివరించారు. ఈ మేరకు పట్టభద్రుల నియోజకవర్గానికి 40 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ సెగ్మెంట్ కు 28 పోలింగ్ కేంద్రాలను కలుపుకుని జిల్లాలో మొత్తం 68 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. 4 రెవిన్యూ డివిజన్లు , 28 రెవెన్యూ మండలాలతో పాటు మున్సిపల్ పట్టణాలలో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్ల సౌలభ్యం కోసం ఉపాధ్యాయ, పట్టభద్రుల పోలింగ్ స్టేషన్లు దాదాపు ఒకే ప్రాంగణంలో ఉండేలా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక పీ.ఓ, ఒక ఏ.పీ.ఓ, ఇద్దరు ఓ.పీ.ఓల చొప్పున నలుగురు అధికారులతో కూడిన బృందం పోలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. 68 పోలింగ్ కేంద్రాలకు సరిపడా పోలింగ్ సిబ్బందిని నియమించడంతో పాటు మరో 20 శాతం అదనపు సిబ్బందిని కూడా రిజర్వ్ లో ఉంచామని, వీరికి పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై మాస్టర్ ట్రైనర్లచే రెండు దఫాలుగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు నిశితంగా పరిశీలన జరిపేలా వారికి కూడా శిక్షణ అందించామన్నారు. పోలింగ్ సిబ్బంది బ్యాలెట్ బాక్సులు, ఇతర ఓటింగ్ సామాగ్రితో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు 26వ తేదీ సాయంత్రం లోపే చేరుకొని పోలింగ్ కోసం తగిన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఈ మేరకు జహీరాబాద్ ,సంగారెడ్డి ,అందోల్ , నారాయణఖేడ్ డివిజన్ కేంద్రాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బంది అక్కడి నుండి బ్యాలెట్ బాక్సులు, సామాగ్రిని తీసుకుని సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా రవాణా సౌకర్యం, ఇతర అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ముగిసిన మీదట బ్యాలెట్ బాక్సులను కట్టుదిట్టమైన భద్రత నడుమ కరీంనగర్ లోని రిసెప్షన్ సెంటర్ కు చేర్చడం జరుగుతుందన్నారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. 27న ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, స్వేచ్చాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( రెవెన్యూ )మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏవో పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కీసర బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు రుద్రస్వాహాకర హెూమము,జ్వాలార్చన.

**కీసర,ఫిబ్రవరి 25, (ప్రజా జ్యోతి)**

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం రెండవ రోజు వైభవంగా నిర్వహించారు. రెండవరోజు వేద పండితులు రుద్రస్వాహాకర హెూమము,జ్వాలార్చన పూజలు ఘనంగా నిర్వహించారు.మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలో భాగంగా మంగళవారం ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి తహసీల్దార్ అశోక్ కుమార్‌తో కలిసి స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ చైర్మన్ నారాయణ శర్మ, ఈవో కట్ట సుధాకర్ రెడ్డిలు శాలువాతో సన్మానించారు. వేద పండితుల ఆశీర్వచనంతో తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్యు లైన్లను పరిశీలించారు.పారిశుధ్య సమస్య తలెత్తకుండా ఎప్పటికప్పుడు చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు దుర్గాప్రసాద్ గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలు ప్రారంభించిన సీఐ భూపాల్ శ్రీధర్

**చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**



సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో దాతలు శేఖర్ గౌడ్ ఆంజనేయులు యాదవ్ సహకారంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. మంగళవారం చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని దాతలను అభినందిం చారు. నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయి అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు మంచి పని చేయడం ఎంతో గర్వకారణం అని మంచి చేస్తున్న వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి మహోత్సవం



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి**

స్వయం భూ శ్రీ ఉమా సంగమేశ్వర స్వామి క్షేత్రం కొప్పోల్ కొత్తపేటలో మహా శివరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి అని ఆలయ కమిటీ అధ్యక్షులు బాపు రాజా తెలిపారు. మహా శివరాత్రి ఉత్సవం 25వ తేదీ గణపతి పూజ, పుణ్యాహ వచన, ప్రధాన కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, ఆవహిత దేవతా హవనం తో ప్రారంభమయ్యి 28న రాత్రి స్వామి వారి రథోత్సవంతో ముగిస్తాయని తెలిపారు. 27 న జరిగే జాతర రోజు న భక్తులకు ఎలాంటి ఇబ్బందీ కలగకుండా వివిధ డిపార్ట్ మెంట్ అధికారుల సహాయ సమన్వయంతో కట్టు దిట్టమైన ఏర్పాట్లను చేశామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిలువ చేసిన పిడిఎఫ్ బియ్యం పట్టివేత.

**- సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు.**



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 25**

అక్రమంగా నిల్వ ఉంచిన 1.8 క్వింటాళ్ల పిడిఎఫ్ రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ సాయికుమార్ మరియు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు. అధికారం తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి.మండల కేంద్రమైన వెల్దుర్తికి చెందిన వ్యాపారి కైలాస్ శ్రీనివాస్ కిరాణా దుకాణంలో ప్రభుత్వం పేదలకు అందించే (పీడీఎఫ్) రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని వారు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని పౌరసరఫరాల గోడానికి తరలించినట్లు వారు తెలిపారు

## కన్నుల పండుగగా పార్వతిపరమేశ్వరుల కళ్యాణం

**– ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి) :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి నియోజకవర్గంలోని పలు శివాలయాలలో పార్వతిపరమేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కూకట్ పల్లి ద్వాదశ జ్యోతిర్లింగ ఆలయంలో మంగళవారం మహాదేవుడి కళ్యాణం కమనీయంగా, వీనుల విందుగా జరిగింది. ఈ కళ్యాణ ఉత్సవాలకు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, స్థానిక నాయకులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై దేవేరుల కళ్యాణం తిలకించారు. స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల నాగేశ్వర్ రావు, గూడెపు నాగరాజు, ఆలయ కమిటీ సభ్యులు రంగా భాస్కర్ గౌడ్, సురువు వెంకట్ రావు, మేకల రమేష్, ఐతాబాద శారద, శ్రీనివాస్, గంట విద్యాసాగర్, శ్రీకాంత్ ముదిరాజ్, పుర్ర కృష్ణ, శివచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణానికి భారీగా తరలిరండి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)**



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ కాళికాదేవి ఆలయ ప్రాంగణంలో నేటి ఉదయం 11:45 నిమిషాలకు భవిష్యత్తులో జరగబోయే సంఘటనలను ముందు గానే ఊహించి తన కాలజ్ఞానంలో పొందుపరిచిన కాలజ్ఞాన తత్వవేత్త శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి గోవిందమాంబల కళ్యాణ మహోత్సవ వేడుకలు కనుల పండుగ నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ ముంజంపల్లి విద్యాధరాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకుపాత్రులు కావాలని ముంజంపల్లి విజ్ఞప్తి చేశారు.

## పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే పాఠశాలలు కళాశాలలకు ఈనెల 26, 27న సెలవు

**– జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 25 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**
ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 26, 27 తేదీలలో సెలవు ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి వల్లూరు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ కు ముందు రోజు 26వ తేదీన పోలింగ్ ఏర్పాట్ల కోసం సెలవు ప్రకటించగా, 27న ఎన్నికల నిర్వహణ కోసం సెలవు ప్రకటించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## అనుమతి లేని హోర్డింగులు..! సహకరిస్తున్న అధికారులు..!

**శామీర్ పేట్, ఫిబ్రవరి 25,(ప్రజాజ్యోతి)**
తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమ హోర్డింగులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీటికి సరైన అనుమతులు లేకున్నా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తుండడంతో వివిధ పార్టీలకు, వ్యాపార సంస్థలకు సంబంధించిన హోర్డింగులు డాబాలపైన, రోడ్ల పక్కన దర్శనం ఇస్తున్నాయి. రోడ్డుకు ఇరువైపులా ఉన్న హోర్డింగుల వలన పాదచారులకు ఇబ్బంది అవుతుందని.. వెంటనే వాటిని తొలగించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ ఆధాయానికి గండి తుముకుంట మునిసిపల్ పరిధిలో అక్రమంగా వెలుస్తున్న నిర్మాణాలపై అధికారుల అండదండలు ఉండడం వల్లే మున్సిపాల్ ఆధాయానికి భారీగా గండి పడుతుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. తూముకుంట మునిసిపల్ పరిధిలోని రాజీవ్ రహదారికి ఆనుకుని అనేక చోట్ల పుట్ట గొడుగుల్ల వెలసిన హోర్డింగ్ లతో ప్రభుత్వానికి, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. కొత్తవాటిని నిర్మించవద్దని, పాతవాటిని వినియోగించవద్దని ఆదేశాలున్నా అక్రమ హోర్డింగ్ నిర్మాణాలు మాత్రం ఆగడం లేదు. పాతవి ఆగిన దాఖలాలు కూడా లేకుండా పోయింది. ఇదే అదునుగా భావించిన అధికారులు అందిన




కాడికి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్ పేట్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ హోర్డింగ్ పై ఎలాంటి అనుమతి లేకున్నా అధికారులు మాత్రం మేమేం చూడలే..మాకేం తెలువదు అన్నట్లుగా వ్యవహారిస్తున్నారు. ఇప్పడికైనా అక్రమ హోర్డింగ్ లపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు.

## గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి

**– బీఆర్ఎస్ పార్టీ యువనేత పట్నం అవినాష్ రెడ్డి**
**– షాబాద్ పిఆర్ఆర్ స్టేడియంలో నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను ప్రారంభించిన యువనేత**

**షాబాద్, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ):**
గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ యువనేత పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. దివంగత నేత పట్నం రాజేందర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలోని పిఆర్ఆర్ స్టేడియంలో మంగళవారం నియోజక వర్గ స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీర దారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. యువత చదువుతోపాటు క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గత 35 సంవత్సరాలుగా తమ తండ్రి దివంగత రాజేందర్ రెడ్డి స్మారకార్థం ఆయన వర్ధంతి సందర్భంగా



షాబాద్ లో ప్రతి ఏడాది క్రీడ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జడల రాజేందర్ గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్, పొన్న నరసింహారెడ్డి, కల్వకొల్ వెంకట్ యాదవ్, క్రీడల నిర్వాహకులు మహేష్ యాదవ్, శ్రీరామ్ రెడ్డి, రమేష్ యాదవ్, ధనుంజయ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజేఆర్ కళాశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం




**చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**
చేవెళ్ల మండల కేంద్రంలో బిజెఆర్ పారామెడికల్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ పార్టీని కళాశాల ప్రిన్సిపల్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల సివిల్ హాస్పిటల్ సూపరిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల ఎస్సై శిరీష, తెలుగు సాహిత్య వేత తలారి డాకయ్య పాల్గొన్నారు. అనంతరం వారు మహనీయులు బాబు జగ్జీవన్ రావ్, చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పారా మెడికల్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. పారామెడికల్ కోర్సులకు మంచి డిమాండ్ ఉందన్నారు. విద్యార్థులు ఉన్నత లక్షలతో ముందుకు సాగాలన్నారు. పారామెడికల్ కోర్సు ద్వారా






యువత జీవితంలో త్వరగా స్థిరపడోచ్చని సూచించారు. ఈ కార్యక్రమం లో పారామెడికల్ విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొజ్జంకి సత్య నారాయణ, ఎస్ఎఫ్ఐ అరుణ్ కుమార్, సమీర్, కుమార్, బిక్షపతి, రాజేశ్వరి, లక్ష్మి, సంధ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్ కాలనీ,గణేష్ టెంపుల్ వెనుక రూ.40 లక్షలు అంచనా వ్యయంతోనూ, ప్రేమ్ నగర్ ఏ బ్లాకు, కరీం మెడికల్ రోడ్డులో రూ. 25 లక్షలు రూపాయలు అంచనా వ్యయంతోనూ, నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలసి,పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ,కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మౌలిక వసతులకు పెద్ద పీట వేస్తున్నామని తెలియచేసారు. అన్ని విధాలుగా బస్తీ, కాలనీలను అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నమని అన్నారు. ప్రజలు, కార్యకర్తలు సహకారంతో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరిం చుకుంటూ,అధికారుల సమన్వయంతో అడ్డంకులు అధిగామి స్తున్నామని అన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ తో బాటుగా కార్పొరేటర్ హమీద్ పటేల్, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, పెరుక



రమేష్ పటేల్, కరీం లాలా, శ్రీనివాస్ చౌదరి, తాడేం మహేందర్, షేక్ ఇమామ్, సయ్యద్ ఉస్మాన్, కాశెట్టి అంజి, బుడుగు తిరుపతి రెడ్డి,పంతం గణపతి, సీమ, లక్ష్మి, ఖలీం, అబ్దుల్ వసీం, ముక్తార్, భాస్కర్ రెడ్డి, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన గాంధీ

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతి నిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, పాత్రికేయ మిత్రులకు, అధికారులకు, అనాధికారులకు ,ఆత్మీయులకు మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ మాట్లాడుతూ. మహా శివరాత్రి పర్వదినం అతి పవిత్ర దినం.శివుడికి అత్యంత ఇష్టమైన రోజు,శివరాత్రి నాడు వాడ వాడల రోజు వారీ ఉపవాస దీక్షల తో,జాగారం తో వేడుక చేసుకుంటారు.ఆ పరమ శివుడిని ఆరాధిస్తూ పర్వశించే పవిత్ర రోజు మహా శివరాత్రి రోజు అని పిఏసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా శివుడు మహా తపస్వి, లోక క్షేమం కోసం చేసే తపస్సు అది,ఏ మంచి పని అయిన దీక్ష తో ఓ తపస్సులా ఆచరించాలని దేనికి చలించరాదు అని,ఈ విశిష్టతనే శివతత్వం బోధిస్తుంది అని, శివ శబ్దం మంగళాత్మకం అని,అందుకే శివుడు అనే పేరు ఎన్నో శుభాలను సూచిస్తుంది. శుభాలన్నీ గుణాలే ,అనేక గుణాలకు నిలయుడైన వాడు శివుడు,ఆయనను లోకమంతా



ఆరాదిస్తుంది అని,శివ నామాన్ని జపిస్తుంది ,ఆయన దర్శనం కోసం తపిస్తుంది అని, ఇదే శివతత్వం అని మహా శివరాత్రి పర్వదిన ప్రత్యేకం అని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

## పరమేశ్వరుని దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్
- శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు మహాశివరాత్రి శు భాకాంక్షలు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**

పరమేశ్వరుని అనుగ్రహముతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శేరిలింగంపల్లి నేత రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పర్వదినాన్ని ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆ పరమేశ్వరుని అనుగ్రహముతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, స్వామి ఆశిస్సులతో కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలని, అప్పుడే సంక్షేమ ఫలాలు ప్రజలకు సమృద్ధిగా అందుతయని వెల్లడించారు. ప్రజలంతా ఈ పర్వదినాన్ని వేడుకగా జరుపుకోవాలన్నారు. మహా శివరాత్రి రోజున స్వామి వారి ఉపవాస దీక్ష లో ప్రజలందరూ భక్తితో కొలిచి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని, కోరిన కోర్కెలు నెరవేరాలి అని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో



వర్ధిల్లాని రవీందర్ యాదవ్ కోరుకున్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం

**శామీర్ పేట , ఫిబ్రవరి 25(ప్రజాజ్యోతి)**



శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం తరపున గౌడ సంఘం ఆధ్వర్యంలో, అలాగే శామీర్ పేట గ్రామానికి చెందిన దొంతరబోయిన హన్విక్శ్రీ జన్మదినం సందర్భంగా వారి తల్లిదండ్రులు దొంతరబోయిన కార్తీక్- వర్షిత దంపతులు, అలాగే కూకట్ పల్లి కి చెందిన బి వీరేష్ - బి విజయ మహేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యులు సాయి తేజస్విని, సాయి చరణ్ లు అన్నదానానికి నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయ



**కేశంపేట ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి)**

కేశంపేట మండల కేంద్రంలో సోమవారం అనారోగ్యంతో చనిపోయిన చాకలి అంజయ్య కుటుంబానికి మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి రూ.5 వేలు, రూపాయలు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎల్ఐసి అడ్వైజర్ గుండ్రాతి రమణ గౌడ్ రూ. 5 వేల రూపాయలు, తలసాని పవన్ కుమార్ రెడ్డి రూ.3 వేల రూపాయలు మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరా మర్శించి సంతాపన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్ రెడ్డి, జూలపల్లి అనసూయమ్మ, పగడాల అంజనే యులు, చాకలి రాములు, చాకలి నారాయణ, చాకలి రాములు, బెస్త యాదయ్య, ఎరుకలి గణేష్, వెంకటేష్, చందు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మను చూసి వస్తానని వెళ్లి తిరిగి రాలేదు

- మేస్త్రిగా జీవనం కొనసాగిస్తున్న వ్యక్తి అదృశ్యం



**యాచారం, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**

జీవనోపాధి కోసం మేస్త్రి పని నిమిత్తం వచ్చిన ఓ వ్యక్తి అదృశ్యమ య్యాడు. మంగళవారం మేడిపల్లిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ఎస్సై తేజంరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని ప్రకాశం జిల్లా, తారులువాడు మండలం, గొల్లపల్లె గ్రామానికి చెందిన వేసపోగు యేసు రత్నం (40) వృత్తి రీత్యా మేస్త్రి పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. అయితే ఈ క్రమంలో యేసు రత్నం గత రెండు నెలల క్రితం మండల పరిధిలోని తాడిపర్తికి మేస్త్రి పని కోసం వచ్చాడు. గత ఏడాది డిసెంబర్ 8న యేసు రత్నం తన తల్లి అనారోగ్యం బారిన పడడంతో స్వగ్రామానికి వెళ్లి తల్లిని చూసి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఇంట్లో నుంచి వెళ్లినప్పటి నుంచి కుటుంబ సభ్యులకు ఎవరికీ కనబడడం లేదని పైగా తనకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుందని దీంతో తెలిసిన అన్నిచోట్ల ఎంత గాలించినా యేసురత్నం దొరకక పోవడంతో ఆయన భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదృశ్యమైన యేసురత్నం ఆచూకీ తెలిసిన వారు 8712662726, 8712662725, 8712662724 నెంబ ర్లకు ఫోన్ ద్వారా తెలపాలని ఎస్సై పేర్కొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం

**- మహా శివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం**
**- ఆలయ ఈవో నరేందర్**



**చేవెళ్ల ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**
మహా శివరాత్రి వేడుకలకు చేవెళ్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ముస్తాబయింది. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో 26 వ తేదీన ఉదయం 8 గంటలకు శివాలయం నందు పుణ్యహవచన రుద్రాభిషేకం రుద్ర హెూమం పూర్ణాహుతి నిర్వహిస్తారు. సాయంత్రం నాలుగు గంటలకు స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా జరుగుతుందని సేవ కార్యక్రమం ఉంటుందని ఆలయ ప్రధాన అర్చకులు వామన చారి, ఆలయ ఈవో నరేందర్ తెలిపారు. 27 వ తేదీన గురువారం రోజు రాత్రి 10 గంటలకు స్వామివారి తెప్పోత్సవం ఉంటుందన్నారు. కావున భక్తులు విచ్చేసి కార్యక్రమాలను తొలగించి స్వామివారి కృపను పాత్రులు కాగలరని కోరారు. మహాశివరాత్రి జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. పుష్కరిణి వద్ద భక్తులు స్థానం ఆచరించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు.

# మార్చి 21 నుండి పదవ తరగతి పరీక్షలు జిల్లాలో 12093 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు

**- సజావుగా నిర్వాణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి**
**-చీఫ్ సూపరింటెండెంట్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):**
జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్ల కు తావివ్వకుండ సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సుపరింటెన్డేంట్లు పూర్తి బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సూపరింటేన్డేంట్లు మరియు మండల విద్యాధికారులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా లో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి 21.03.2025 నుండి ప్రారంభం అవుతాయని, జిల్లాలో 69 పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, విద్యార్థులందరూ వారి వారి హాల్ టికెట్లు సరిచూసుకోవాల్సిందిగా కోరారు. అదేవిధంగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి ,ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థులు, పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు, సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని సూచించారు. పరీక్ష కేంద్రంలో, పరిసరాల్లో సెల్ ఫోన్లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు 6450 బాలురు, 6453 మంది బాలికలు, మొత్తం 12903 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలులోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి ఏ సి జి ఇ, మండల విద్యాధికారులు, ప్రదానోపాద్యాయులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించిన యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్

**పరిగి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**
పరిగి మండలం రాపోలు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ పై నుంచి మెయిన్ లైన్ 3 ఫీస్ కరెంటు తీగలు ఉండడం వలన వర్షాకాలంలో విద్యార్థులకు ప్రమాదవ శాత్తు ఇబ్బంది అవుతుండడంతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ తీసుకువెళ్లడంతో వెంటనే కరెంట్ అధికారుల తో మాట్లాడి 1,50,000 రూపాయల ఆన్లైన్ టెండర్ ను కరెంటు వాళ్ళు ద్వారా కాంట్రాక్టర్‌కు ఇవ్వడం జరిగింది. దీనితో మంగళవారం స్కూల్ పై నుండి తీగలు తీసివేసి స్కూల్ గ్రౌండ్ పక్కన కరెంటు పోల్స్ వేసి పరిష్కారం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాల నుండి కృషి చేయడంతో సమస్య పరిష్కారం నేడు జరిగిందని యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ అన్నారు.



## పనులు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలి

**- ఎంపీడీవో నరేందర్ రెడ్డి**



**యాచారం, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):**
నిబంధనల మేరకు రైతులంతా నిర్మాణ పనులు చేపట్టాలని రైతులకు ఎంపీడీవో నరేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని చౌదర్పల్లి యాచారం గ్రామాల్లో పర్యటించి పశువుల షెడ్లు, కంపోస్ట్ గుంతలు, ఇంకుడు గుంతల ద్వారా నీటి లభ్యత కోసం బోరు బావుల్ని రీఛార్జ్ చేసుకునే విధానంతోపాటు పౌల్ట్రీషెడ్ల నిర్మాణ పనుల్ని రైతులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులు పనుల్ని సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఈసీ శివశంకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య, రైతులు ఉన్నారు.

## పట్టుదలతో సాధించండి ఉన్నత శిఖరాలను చేరండి

**- పరీక్షలు అంటే పండుగల భావించాలి**
**- వేణు కళ్యాణ్ మోటివేషనల్ స్పీకర్**




**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**
చంపాపేట్ డివిజన్ మంద యాదవ రెడ్డి ఫంక్షన్ హాల్ లో 2025 పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా బడ్జెట్ పాఠశాల యాజమాన్యం అసోసియేషన్ తెలంగాణ సరూర్ నగర్ మండలం ఆధ్వర్యంలో యువ జూనియర్ కళాశాలల సహకారంతో 25వ తారీకు పదవ తరగతి విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ బిజినెస్ అండ్ లైఫ్ కోచ్ వేణు కళ్యాణ్ విచ్చేసి విద్యార్థులందరిలో తన మోటివేషనల్ ప్రసంగంతో పరీక్షల పట్ల ఉన్న భయాన్ని తొలగించారు అంతేకాక తల్లిదండ్రుల పట్ల గురువుల పట్ల సమాజం పట్ల విద్యార్థుల ప్రవర్తన విషయంలో కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి యువ జూనియర్ కళాశాలల కరస్పాండెంట్ అండ్ సెక్రెటరీ నంది కంటి భాస్కర్ కళాశాల ప్రిన్సిపాల్ వో ద్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో ప్రాక్టీస్ అనేది ముఖ్యం కాదు ప్రిపరేషన్ లో ఉండాలి సెల్ఫోన్ కు దూరంగా ఉండాలి పరీక్ష హాల్లోకి వెళ్లిన తర్వాత భయాన్ని వీడి ఉచ్ఛ్వాస నిశ్వాసలతో మనశ్శాంతిని పెంపొందించుకోవాలి మెదడుఉత్సాహంగా ఉండడం కోసం 100 నుండి ఒకటి వరకు చదవాలి అనే విద్యార్థులకు చక్కటి హితబోధ చేశాడు పదవ తరగతి తర్వాత కెరీర్ గైడెన్స్ విద్యార్థులకు ఇచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ సరూర్నగర్ మండల కౌన్సిల్ మెంబర్స్ బి స్మార్ట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ బి దేవేందర్ గౌడ్ ట్రెజరర్ ఈ మధుసూదన్ రెడ్డి అధిక సంఖ్యలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# సిసి కెమెరాలకు ఆర్థిక సహాయం చేసిన రాపోలు గ్రామస్థులు

**- సిసి కెమెరాలకు ఏర్పాటు కు అందరు ముందుకు రావాలి**

**- పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్**

పరిగి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాపోలు గ్రామంలో గత 15 రోజుల క్రితం పరిగి ఎస్ఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కొరకు అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా రాపోలు గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఉద్దేశంతో గ్రామస్థులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఎవరికి వారిగా తోచినంత డబ్బులు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. రాపోలు గ్రామం జిల్లాలోని ఆదర్శవంతంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని గ్రామస్థులు తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాటు వలన గ్రామాలలో దొంగ తనాలు దోపిడీలు తగ్గుతాయి సమాజంలో రోజురోజుకు దొంగతనాలు పెరుగు తున్నాయి ఎవరు లేని సమయంలో అమాయకపు ప్రజలను ఇళ్లను టార్గెట్ చేసి కూడా దోపిడీలు చేస్తున్నారని, ఈ దొంగతనాల దోపిడీల నుండి రక్షింప బడాలంటే ఒక్కో సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం కాబట్టి అన్ని రకాలుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే గ్రామాన్ని రక్షించుకోవచ్చు అని నాగవర్ధన్ అన్నారు. సిసి కెమేరాల కొరకు ఆర్థిక సహాయంగా



యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ 5 వేలు కిరాణా షాపు యజమానులు, పెంటయ్య 5 వేలు, కట్ట ప్రభు 5 వేలు, కొండల్ రెడ్డి 5 వేలు, బి రాజు 5 వేలు, వి శ్రీనివాస్ 4 వేలు, ఎస్ బసవరాజ 5 వేలు, బి చిన్నయ్య 5 వేలు, సిహెచ్ రాజు 2 వేలు, పి అనిత 2 వేలు, మజీద్ భాయ్ 4 వేలు, జంగయ్య యాదవ్ 6 వేలు, సంగమేశ్వర ఫర్టిలైజర్ షాప్ ప్రభు లింగం 5 వేలు, ఫార్మ్ హౌస్ రఘు 5 వేలు, కృష్ణ కిరాణా షాప్ 5 వేలు, కోట శ్రీశైలం 5 వేలు మొత్తం 78 వేల రూపాయిల ఆర్థిక సహాయం గ్రామం లో సీసీ కెమెరాల ఏర్పాటు పరిగి పోలీస్ స్టేషన్‌లో గ్రామస్థుల ద్వారా ఎస్ఐ సంతోష్ కు అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాపోల్ గ్రామస్థులుకు అభినం దనలు తెలుపుతూ ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు యువకులు వ్యాపారస్తులు ముందుకు రావాలని కోరారు.

# వరకట్న వేధింపుల కేసులో నిందితునికి సంవత్సరం జైలు శిక్ష

**- వివరాలు వెల్లడించిన మహిళా పి ఎస్ సి ఐ శివచంద్ర**

వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):

వరకట్న వేధింపుల కేసులో నిందితుడికి ఒక సంవత్సరం జైలుశిక్ష విధిస్తూ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వికారాబాద్ న్యాయమూర్తి శ్రీకాంత్ తీర్పు వెళ్ళడించడం జరిగిందని వికారాబాద్ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ పి.శివచంద్ర తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి... వికారాబాద్ మండలం అలంపల్లి గ్రామానికి చెందిన పులుమద్ది శ్వేత భర్త శ్రీనివాస్ పై 2017 ఆగస్టు 9న వికారాబాద్ మహిళా పిఎస్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. 2012 లో ఆలంపల్లికి చెందిన శ్రీనివాస్ తో పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని సంవత్సరం వరకు సంసారం బాగా జరిగిందని బాబు కూడా ఉన్నాడని ఫిర్యాదులో పేర్కొంది. అనంతరం భర్త తాగుడుకు అలవాటు పడి అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అప్పటి సిఐ నిర్మల కేసు నమోదు చేసి చార్జి సీటు సమర్పించగా వికారాబాద్ జ్యుడీషియల్ కోర్ట్ వాదోప వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి శ్రీకాంత్ నిందితుడికి




సంవత్సరం పాటు సాధారణ జైలు శిక్ష తో పాటు రూ.4000 లు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. జరిమానా కట్టని యెడల మరో మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి జైలు శిక్ష పడేవిధంగా పనిచేసిన అప్పటి విచారణ అధికారి నిర్మల, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ లను మైహిళా పోలీస్ స్టేషన్ సిఐ శివచంద్ర అభినందించారు.

# కాంగ్రెస్ హయాంలోని గిరిజన తండాల అభివృద్ధి.

**- కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్**

కుల్కచర్ల, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి

స్థానిక పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాలు గిరిజన తండాలు అభివృద్ధి సాధిస్తున్నాయని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు అన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని పటేల్ చెరువు తండా గ్రామపంచాయతీ కిచ్చన్న కుంట తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేక గిరిజన తండాలు వెనుక బడిపోయాయని ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి కార్య క్రమాలు ఒక్కొక్కటిగా సాధించుకుంటూ వస్తున్నారని ఆయన తెలిపారు. చాలా



గిరిజన తండాల్లో చాలా పనులు పెండింగ్లో ఉన్నాయని వాటిని త్వరిత గతిన మొదలుపెట్టి పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అండదండలతో పరిగి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి సాధించి ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ శివరాం నాయక్, జిల్లా నాయకులు చంద్రభూపాల్రావు, విటల్ నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

పరిగి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):

ప్రథమ్ రెండవ విడత టైలరింగ్ ప్రోగ్రామ్ ను మంగళవారం పరిగి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి ప్రారంభించారు. టైలరింగ్ శిక్షణ కు పదవ తరగతి ఉత్తీర్ణత కల్గిన వారికి అవకాశం కల్పిస్తుందని పదవ టీం లీడర్ భాస్కర్, అంజిలయ్యా, ఎస్సిటిపి రయిస్ ఫాతిమా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి




అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి)

మహిళల భద్రతకు పోలీసులు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని రాచకొండ సిపి సుధీర్ బాబు అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పర్యవేక్షణ శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్లలో అధికారులు సిబ్బంది పనితీరు ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి మంగళవారం నాడు ఆయన హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్ పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు సీసీటీవీల నిర్వహణ అంశాలను సమీక్షించారు, సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల గురించి ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఎస్సైలు వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

# మార్చి 5 నుండి మార్చి ఇంటర్మీడియట్ పరీక్షలు

**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్**



వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి):

మార్చి 5 నుండి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగు తాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. మార్చి 5 నుండి మార్చి 25 వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 29 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్ పరీక్షల్లో 16439 మంది పరీక్షలకు హాజరు హాజరవుతారని, ఇంటర్ మొదటి సంవత్సరంలో 7914 విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 6418, వృత్తి విద్యలో 1496 మంది పరీక్షలు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 6963 మంది విద్యార్థు లుండగా 5589 మంది జనరల్ కాగా 1374 మంది వృత్తి విద్య కోర్సుకు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని అదేవిధంగా ఇంటర్ రెండవ సంవత్సరం ప్రైవేట్ విద్యార్థులు జనరల్ కు సంబంధించి 1562 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు.

## భారీ ధర పలికిన 9999 'నంబర్

పరిగి, ఫిబ్రవరి 25 (ప్రజాజ్యోతి):



వికారాబాద్ జిల్లాలోని పరిగి యూనిట్ కార్యాలయం నందు ఆన్ లైన్‌లో నిర్వహించిన వేలం పాటలో '9999' నంబర్‌కి ఈ సారి భారీ ధర పలికింది ఈ వేలం పాటలో '9999' నంబర్ కి గిరిజపురం మాధవ రెడ్డి 4,55,450 (నాలుగు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల యాభై) రూపాయలకి వేలం పాట ద్వారా నంబర్‌ను దక్కించుకున్నట్లు జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. కొత్త సిరీస్ ప్రారంభం కావడంతో ఈ సారి పరిగి యూనిట్ కార్యాలయంకు 7,17,149 రూపాయల భారి ఆదాయం లభించినట్లు ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పూర్తి చేసి నిరుపేదలకు పంపిణీ చేయాలి.

– సిపిఎం ధారూర్ మండల కమిటీ డిమాండ్.




ధారూర్ ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి)

మండల కేంద్రంలో నిర్మించినా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇండ్లు నిర్మించుకు నేందుకు ప్రభుత్వం 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వలేదు.ఈ ప్రభుత్వ మైనా నిరుపేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు పేదలకు పంపిణీ చేయాలనీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపించే చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.లేనిచో పేదలను సమీకరించి మేమే పంపిన చేస్తామని ప్రభుత్వాని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్. జిల్లా కార్యవర్గ సభ్యులు వై.సతీష్. నవీన్ సిపిఎం మండల కార్యదర్శి మద్దులపల్లి సుదర్శన్. నాయకులు జోగు లలయ్య. యాదయ్య. తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అంబేద్కర్ నూతన కమిటీ ఎన్నిక



కొడంగల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :

మంగళవారం కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ కమిటీని ఎన్నుకోవడం జరిగిందని సోమశేఖర్ తెలియజేస్తూ అధ్యక్షులు. సి. శ్రీనివాసులు.ఉపాధ్యక్షులు. బి. లక్ష్మణ్. చందు. ప్రధాన కార్యదర్శి. ఎల్. బాలు. కార్యదర్శి. రాములు. కోశాధికారి .సురేష్ బాబు. సభ్యులు. బీములు ఎం వెంకట్ కృష్ణ శివ మహేష్ మహేష్ బి శ్రీను మల్కప్ప అంజలప్ప. రాజు. సలహా దారులుగా. ఎస్.సోమశేఖర్. ఎన్.దాస్తప్ప. డి.దాము. బి. సుభాష్. కె. సాయిలు. ఏం.అశోక్.. తదితరులను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శుల సభ్యులు తదితరులు మాట్లాడుతూ తమను ఎన్నుకున్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ తమపై నమ్మకం ఉంచి తమకు ఇచ్చిన పదవులకు వన్నెతెస్తామని తెలిపారు.

# శివరాత్రికి ముస్తాబైన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం

– భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి

– పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఈవో బాల నర్సయ్య

కుల్కచర్ల, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి

బ్రహ్మోత్సవాలు మినహా అధిక సంఖ్యలో శివరాత్రి ఉత్సవాల్లో పాంబండ దేవస్థానానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్టు ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఈవో బాలనర్సయ్య అన్నారు. మంగళవారం ఆలయ ముస్తాబు సమయంలో వారు మాట్లాడుతూ మహిమాన్విత క్షేత్రంగా, భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న పంబండ దేవస్థానం ఎంతో ప్రాచుర్యం గల దేవస్థానం అని వారు తెలిపారు. ఏటా రెండుసార్లు చిన్న జాతర పెద్ద జాతర గా పిలువబడి రెండు ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటామని అలాగే శివరాత్రి రోజున స్వామివారికి ప్రత్యేక పూజల తో పాటు ప్రత్యేక అలంకరణలు జరుగుతాయని వారు వివరించారు. ప్రతి సంవత్సరం మహాశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన శివరాత్రి రోజున భక్తులు పవిత్ర ఉపవాస దీక్షలతో స్వయంగా శ్రీరామచంద్రుడి పవిత్ర హస్తాలతో ప్రతిష్టించబడి దేదీప్యమానంగా వెలుగొందుతున్న పాంబండ ఆలయం దర్శిస్తారని వారు తెలిపారు. సాక్షాత్తు శ్రీరామచంద్రుడు తిరుగాడిన ఏకశిలా పర్వతమే పాంబండ దేవస్థానం అని మట్టి కూడా కనిపించని స్థలంలో శ్రీరామచంద్రుడు తన ధనుర్భావంతో కోనేరును తయారుచేసి స్వయంగా శివుడికి అభిషేకించారాని ఇక్కడి పవిత్ర స్థల పురాణం. దినదిన అభివృద్ధి చెందుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వరకు ఆలయ విశిష్టత తెలిసిందంటే ఘన చరిత్ర దేవస్థానానికి ఉందని భక్తుల విశ్వాసం అని వారు తెలిపారు.

### పాంబండ స్థల పురాణం

త్రేతాయుగంలో రావణసంహారం అనంతరం తిరిగి వస్తున్న సమయంలో బ్రహ్మ హత్యా పాపం నుండి విముక్తి కోసం కోటిలింగాలను స్థాపించాలని శ్రీరాముడికి మహర్షులు సూచిస్తారు. అందులో భాగంగానే ఆయన స్వయంగా లింగాన్ని స్థాపించి పూజలు నిర్వహించాడు. ఏకశిలా పర్వతం పైన స్థాపించిన ఈ శివలింగమే నేడు శ్రీ రామలింగేశ్వరుడు గా వెలుగొందుతున్నారు. ఏకశిలా పాము ఆకారంలో ఉండడం వల్ల ఆలయానికి పాంబండ అని పేరుగాంచింది. పూర్వం ఇది పెద్ద ఏకశిల



గానే ఉండేది అప్పట్లో పెద్ద పాము బండరాయి మధ్యలో నుంచి వెళ్లడం తో రెండుగా చీలిందని స్థల పురాణం. ఆలయం వెనుక భాగంలో ఒక పుట్టు లింగం ఉంది అది ప్రతి సంవత్సరం కొద్ది కొద్దిగా పెరుగుతూ ఉందని భక్తుల విశ్వాసం. ఈ ఆలయం పక్కనే భ్రమరాంబ దేవి ఆలయం, ముందు భాగంలో ఆంజనేయ స్వామి విగ్రహం ఉంటుంది. స్వయంగా శ్రీరాముడు లింగాన్ని స్థాపించిన సమయంలో పుణ్య జలాల కోసం బాణాన్ని సంధించి బండ మధ్యలో కోనేరును సృష్టించారని ఆ నీటితోనే రామలింగేశ్వరుడికి అభిషేకం చేశాడని భక్తులు తెలుపుతారు. అందుకే ఇన్ని సంవత్సరాలుగా కోనేరు ఇప్పటికి ఎండిపోలేదు. ఆ నీటిని తీసుకువెళ్లి పశువులపై పొలాల్లో ఇంటిలో చల్లడం వల్ల దీర్ఘకాలిక వ్యాధులు చీడపీడలు తలుగుతాయని భక్తుల ప్రధాన నమ్మకం.

### కోట్ల మహిపాల్ రెడ్డి పాంబండ దేవస్థానం చైర్మన్

ప్రతి ఏటా శివరాత్రి రోజున భక్తులు ఉపవాస దీక్షతో అధిక సంఖ్యలో పాల్గొంటారు. వారికి అసౌకర్యం కలగకుండా తాగునీరు మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయి. ఆలయ కమిటీ సభ్యులతో పర్యవేక్షించి తోపులాటలు జరగకుండా స్వామివారిని దర్శించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశాము.

### ఆలయ ఈవో బాల నర్సయ్య

ఎంతో ప్రాచుర్యం గల పాంబండ దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి వస్తున్న శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసాము. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లను పెంచి ప్రతి ఒక్కరికి స్వామి దర్శనం జరిగేలా చర్యలు తీసుకున్నాం. ఉత్సవాలు విజయవంతంగా ముగిసేలా భక్త సహకారం కూడా ఎంతో ఉంటుందని ఆయన తెలియజేశారు.

# నవీన ఆదర్శ ప్లే అండ్ హైస్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్న విద్యార్థులు

కొడంగల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్న నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థులే ఉపాధ్యాయుల విధిని నిర్వహించారు ఘనంగా విద్యార్థులే .వివిధ విధులు, నిర్వహించారు జిల్లా కలెక్టర్ గా శివప్రసాద్, డిప్యూటీ కలెక్టర్గా సెమీనా, డీఈఓగా బిలాల్, ఎంఈఓ శ్రీహరి, స్కూల్ ఫౌండర్‌గా శ్రీ హర్షిని, కరెస్పాండెంట్‌గా బిందు, ప్రిన్సిపల్‌గా శివశంకర్, వైస్ ప్రిన్సిపల్ గా బి అక్షిత. ఉపాధ్యాయులుగా వైష్ణవి, మహిన్, అక్షర, జస్వంత్ సాయి శ్రీ, నిక్షిత,సంగీత, షబాస్, హనుమంతు, వెంకటేష్ ,శరత్, హను మంతు. విద్యార్థులు పాఠాలు బోధించి ఉపన్యాసాలు ఇచ్చారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ విధులు గురించి ఎన్నో నేర్చుకున్నారని తెలియజేశారు..వీరికి స్కూల్ యాజమాన్యం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఇట్టి




కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు నిర్మాణం పనులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్ అలీ

తాండూర్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :



తాండూర్ మండలం జిన్గూర్తి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజ్మత్ అలీ మాట్లాడుతూ గ్రామంలోని మూడో వార్డు ఎన్నో ఏండ్లుగా అభివృద్ధికి నోచుకోలేదని చెప్పారు. ప్రస్తుతం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజిఎస్ ద్వారా రూ 8 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. దీంతో గ్రామానికి చెందిన గౌసో దీన్ ఇంటి నుండి స్థానిక చర్చి వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నాయాని చెప్పారు. అదేవిధంగా గ్రామంలో ఏ విధమైన అభివృద్ధి పనులు జరగాలన్న ఎమ్మెల్యే సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న రైతులు అభినందనీయులని కొనియాడిన కలెక్టర్

కొడంగల్ ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి న్యూస్ :

కొడంగల్ ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములవుతున్న రైతులు అభినందనీయులని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసే బహులార్ధసాధక పారిశ్రామిక పార్క్ కు దుద్యాల మండలం, లగచర్ల గ్రామ సర్వే నెంబర్ 102 లోని 22 మంది రైతులకు సంబంధించిన 31.35 ఎకరాల భూమికి 6 కోట్ల 38 లక్షల నష్ట పరిహార చెక్కులను జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... మీ త్యాగాల ఫలితంగా కొడంగల్ ప్రాంతంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు సన్నద్ధం అవుతుందన్నారు. రైతుల సహకారం వల్ల పరిశ్రమలు రావడంతో కొడంగల్ ప్రాంత అభివృద్ధితోపాటు యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలిపారు. భూములు ఇచ్చేందుకు సమ్మతించిన రైతులకు ఒకే దఫాలో చెక్కుల రూపంలో నష్టపరిహారాన్ని అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నష్ట పరిహారం ద్వారా వచ్చిన



డబ్బులను కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటీ శారద, అసిస్టెంట్ జోన్ మేనేజర్ అజీమా సుల్తానా, దుద్యాల తాసిల్దార్ కిషన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట

జడ్చర్ల ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి

కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక పథకాలను రైతులకు చేరువ చేసిందని అందులో భాగంగానే పీఎం కిసాన్ సామాన్ నిధి ద్వారా రైతుల అకౌంట్లో ?2000 జమ చేసి రైతు పక్షపాతిగా నరేంద్ర మోడీ నిర్వారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు రైతుల అకౌంట్లో పీఎం కిసాన్ నేడి 2008లో జమ చేసిన సందర్భంగా నియోజకవర్గం లోని మిడ్జిల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులతో కలిసి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశానికి వెన్నుముకైనా అటువంటి రైతులకు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా సబ్సిడీపై రైతులకు రసాయనిక ఎరువులు పనిముట్లు సబ్సిడీలు అతి తక్కువ ధరలకు అందించి రైతులకు వెన్నుదన్నుగా నిలిచిందని



అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు అమర్నాథ్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఎద్ల బలవర్ధన్ గౌడ్ బుక్క నవీన్ మురళీకృష్ణ మిడ్జిల్ మండల ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి అధ్యక్షుడు అంజి గిరిజన మోర్చా మండల అధ్యక్షులు శ్రీను నాయక్ ఆంజనేయులు శేఖరు సైదులు శివ శంకర్ అరవింద్ జంగయ్య వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభివృద్ధే లక్ష్యం

**-యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి**
**-ఎంపీ డాక్టర్ మల్లు రవి**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని ఎంపీ డాక్టర్ మల్లు రవి అన్నారు.మార్చి 2వ,తేదీన నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని వనపర్తి నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలుపుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నిరుద్యోగ యువతకు రుణమేళ,జాబ్ మేళా,సిల్క్ డెవలప్మెంట్ శిక్షణను ఇస్తు,నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో నిరుద్యోగులు ఎక్కువ ఉండటం వలన వారికి ఉద్యోగ కల్పన కోసం కొన్ని కంపెనీలతో మాట్లాడి నాగర్కర్నూల్ పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు వారి విద్యార్థులను బట్టి వారికి ఉద్యోగాలు ఇవ్వాలని దృఢ సంకల్పంతో పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ ప్రాంతంలో పారిశ్రామికంగా ఎదగాలనే ఆలోచనతో ఉన్నటు వంటి వారికి రుణమేల ద్వారా చిన్న, మధ్య,పెద్ద తరహా పరిశ్రమల ఏర్పాటు కొరకై నిత్యం ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ మరియు పంజాబ్ నేషనల్ బ్యాంక్ చైర్మన్ ను ఇతర బ్యాంకుల చైర్మన్లను కలుస్తూ ఈ ప్రాంతానికి ఎక్కువ పరిశ్రమలు నెలకొల్పే



అవకాశం ఇవ్వాలని వారిని కోరినట్లు ఆయన తెలిపారు. యువతకు ఉపాధి కల్పించేందుకు ఎంపీ మల్లు రవి కృషి చేస్తున్నారని,ఈ ప్రాంతంలో చదువుకొని ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నటువంటి యువతకు వారికి ఏ రంగాలలో నైపుణ్యముందో ఆ రంగాలలో సిల్క్ డెవలప్మెంట్ శిక్షణ ఇప్పించడం జరుగుతుందని,ఈ ప్రాంతంలో ఉన్నటువంటి వారు అందరూ నిరుద్యోగ యువత మార్చి 2వ తేది నాడు పెద్ద మొత్తంలో యువత హాజరై వారి మంచి భవిష్యత్తుకు బాటలు వేసుక

## డ్రాయింగ్ పోటీలో జిల్లా స్థాయి లో గెలుపొందిన బి.సృజన

గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 25:

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ మండలం పూడూరు గ్రామనికి చెందిన దావీదు, శ్యామల కూతురు బి, సృజన 4వ తరగతి పూడూరు గ్రామంలో చదువుతున్న సృజన జిల్లాస్థాయి డ్రాయింగ్ పోటీలో ఫస్ట్ ప్రైజ్ పొందింది ఫస్ట్ ప్రైజ్ పొందిన సందర్భంగా గద్వాల జిల్లా కేంద్రంలో బాలభవన్ లో బి,సృజన అభినందించిన్న హెడ్మాస్టర్ సుభాన్, టీచర్ చిన్న స్వాములు, వీరి చేతుల మీదుగా బహుమానం అందుకున్నది. మరియు తల్లిదండ్రులను అభినందించారు



తల్లిదండ్రులు మాట్లాడుతూ. మా కూతురు జిల్లా స్థాయిలో డ్రాయింగ్ పోటీలో ఫస్ట్ ప్రైజ్ రావడం చాలా సంతోషంగా ఉంది అని తన కూతురిని అభినందించారు. మరియు వారి యొక్క బంధు వర్గాలందరూ కూడా అభినందించారు.

## శ్రీ శ్రీ త్రికుంట వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

కల్వకుర్తి,ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి)



కల్వకుర్తి మండల పరిధిలోని మార్చల గ్రామంలో త్రికూట వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేశారు దేవాలయం నూతన అధ్యక్షునిగా తలసాని కృష్ణారెడ్డిని పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనమీద నమ్మకంతో నీ బాధ్యతను అప్పగించిన ఒదుకు గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని వారు తెలిపారు గ్రామ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు తలసాని లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ దేశం పుల్లారెడ్డి, రామకృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, గౌడుగు జలాల్, సుధాకర్ రెడ్డి, ఆవ రామ చంద్రయ్య, రాజశేఖర్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించాలి

**-ఎమ్మార్వో కు మల్లన్న టీం వినతి**



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్త పల్లి మండల పరిధిలోని భూ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఎమ్మార్వోకు తీన్మార్ మల్లన్న టీం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ప్రధానంగా డిఎస్ పెండింగ్లో ఉన్న సమస్యలు, ధరణి పుస్తకాల పంపిణీలో జాప్యం,సమగ్ర భూ సర్వే లాంటి చిన్న సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు గోరెట్ల సతీష్, జిల్లా అధ్యక్షుడు పరశురాం, శివ, హుస్సేన్, ఖాసీం సల్మాన్ ఖాన్, తదితరులు ఉన్నారు.

## ఇసుక అక్రమ రవాణా పై పోలీసులు తనఖీలు



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అద్దుకునేందుకు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీసు బృందాలు ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. దుందుభి నది నుండి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుండగా ఇసుక రవాణాను అద్దుకునేందుకు ప్రత్యేక పోలీసులు బృందాలు జిల్లాలో వివిధ ప్రాంతాలు ఆకస్మిక దాడులు చేస్తూ అక్రమ రవాణా దారులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు.

## వికలాంగుల హక్కుల కోసం నిరంతర పోరాటం



నాగర్ కర్నూల్, 25 ప్రజా జ్యోతి

నాగర్‌కర్నూల్ జిల్లాలో మంగళవారం NPRD వికలాంగుల సంఘం 15వ అభిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు కార్యాలయంలో సంఘం జెండా ఆవిష్కరించిన అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ గత 15 ఏళ్లలో వికలాంగుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు నిర్వహించామని, పలువురు లబ్ధి పొందాలరని దేశవ్యాప్తం గా రూపాయలు 5000 పెన్షన్ అమలు కోసం కొనసాగుతున్న ఉద్యమాన్ని మరింత బలపరిచేందుకు కృషి చేస్తామన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ పాత్రలో తోటి విద్యార్థులకు బోధన చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను, సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకు వెళ్లడంలో ఉపాధ్యాయుని పాత్ర అనిర్వచనీయ మైందని అన్నారు, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

## మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన ఏబీవీపీ నాయకులు




నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు సిద్దిఖ్ హుస్సేన్‌తో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు, మల్లేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఘటన పై చిల్లర రాజకీయాలు మానుకోవాలి

- 11 ఏజెన్సీల ద్వారా సహాయక చర్యలు
- ప్రాణాలు కాపాడదానికి అత్యున్నత టెక్నాలజీని ఉపయోగించుకుంటున్నాం
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- సొరంగం వద్ద డిప్యూటీ సీఎం మంత్రులతో కలిసి మీడియా సమావేశం




నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25( ప్రజా జ్యోతి ప్రతినిధి)

టన్నెల్ ఘటనపై టిఆర్ఎస్ ప్రభుత్వం అవాస్తవ ఆరోపణలు చేస్తూ, ఈ ఘటనపై రాజకీయాలు చేయడం సరైనది కాదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారం శ్రీశైలం టన్నెల్ లో జరిగిన సంఘటనపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా సమావేశంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మందిని శతవిధాలుగా ప్రయత్నిస్తూ, కాపాడాలి అనే విధంగా మానవత్వం కోణంలో సహాయక చర్యలు చేపట్టుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు. ఈ టన్నెల్లో సహాయక చర్యల నిమిత్తం 11 ఏజెన్సీలనుఉపయోగించుకుంటున్నామని ఇండియా నేవీ కమాండోస్, ఎన్ డి ఆర్ ఎఫ్ ,ఆర్మీ, ఎస్ డి ఆర్ ఎఫ్ ,సింగారేణి రిస్క్ తో పాటు ర్యాట్ టీం జియో లాజికల్ ఇండియా ద్వారా పైనుంచి లేక సైడ్ ల నుంచి డ్రిల్లింగ్ చేసే పద్ధతికి అవకాశముందా లేదా అనే కోణంలో చర్చించడంతోపాటు ఎల్ఎన్టి తోపాటు బార్డర్లో టన్నెల్ ఎక్స్పర్ట్స్ ద్వారా అన్ని కోనల్లో చర్యలు చేపట్టి 8 మందిని కాపాడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. కాగా సంఘటన ప్రదేశంలో 20 ఫీట్ల హైట్ లో నీళ్లు తో పాటు మట్టి భారీ స్థాయిలో పేరుకుపోయిందని రెస్క్యూ టీంలకు చాలా ఇబ్బంది కరంగా వాతావరణం నెలకొందని ఆయన వివరించారు. అదేవిధంగా ఈ ఘటనకు సంబంధించి బి ఆర్ ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలని మానవీయ కోణంలో ఎలా కాపాడుకోవాలి అనే కోణంలో సలహాలు ఇస్తే బాగుంటుందని అలా కాకుండా ఘటనపై చిల్లర రాజకీయాలు మానుకోవాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాగా టిఆర్ఎస్ హయంలో కాలేశ్వరం తో పాటు మేడిగడ్డ, టిఆర్ఎస్ ప్రభుత్వంలో జల విద్యుత్ కేంద్రంలో సంఘటనలు జరిగిన ఏ రోజు కూడా మేము ఆ ఘటనలపై చిల్లర రాజకీయాలు చేయలేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ టన్నెల్ ద్వారా కృష్ణానది కింది భాగాన గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీళ్ళు తీసుకొని వచ్చి నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీళ్లతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 365 ఫ్లోరైడ్ ఏజెన్సీ ప్రాంతాలకు త్రాగునీళు ఇచ్చే విధంగా పనులు ప్రారంభం చేస్తే, ప్రకృతి పరంగా ఈ ఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం రోజు కూడా జియో లాజికల్ సమస్త తో పాటు 11 ఏజెన్సీల ద్వారా సమీక్ష సమావేశాలు నిర్వహించి మళ్లీ సొరంగంలోకి బృందాలు వెళ్ళనున్నాయని మీడియా ద్వారా వివరించారు. ఈ ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సహచర మంత్రులకు దిశా నిర్దేశం చేస్తూ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తూ 8 మంది ప్రాణాలు కాపాడమే విధంగా సీఎం ఆదేశాలు చేశారని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో మంత్రులతో పాటు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఏజెన్సీలకు సంబంధించిన ఉన్నత అధికారులు కలెక్టర్ సంతోష్ ఎస్పీ తదితరులు ఉన్నారు

# పెద్దపట్నం, సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ



చేర్యాల ప్రజాజ్యోతి

నేడు మహాశివరాత్రి, శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి పెద్దపట్నం సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. టెంపుల్ ఆవరణ చుట్టుపక్కల దర్శన ప్రదేశాలు ఒక సెక్టరుగా, తోటబావి పెద్దపట్నం వేసే ప్రదేశం రెండవ సెక్టార్ పార్కింగ్ ప్రదేశాలు రెండవ సెక్టార్గా విభజించడం జరిగింది. అన్నారు ప్రతి ప్రదేశాన్ని పరిశీలించి భారీ కేటింగ్ తదితర అంశాల గురించి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు. వేలాదిగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది కంట్రాల్ రూంను ఏర్పాటు చేస్తున్నాం ప్రతి డిపార్ట్మెంట్ సంబంధించిన వారు కంట్రోల్ రూంలో అందుబాటులో వుండి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు మరియు విఐపి దర్శనం, శీఘ్ర దర్శనం, సాధారణ దర్శనం మూడు విభా మూడు విభాగాలుగా విభజించడం జరిగింది. పెద్ద తోట బావి పెద్దపట్నం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది, పార్కింగ్ ప్రదేశాలలో మరియు టెంపుల్ ఆవరణలో 80 సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘాఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎసిపిలు/04, సిఐలు/19, ఎస్ఐలు/30 ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుళ్లు,/ కానిస్టేబుళు/ మహిళా కానిస్టేబుళ్లు/ మహిళ హెూంగార్డులు/,బీడీ టీమ్స్, యాక్సెస్ కంట్రోల్, రోప్ పార్టీ మొత్తం అధికారులు సిబ్బంది 343, మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తోటబావి సమీపంలో ఎడమవైపు చుట్టు కాంపౌండ్ వాళ్ళు ఉన్న ప్రదేశంలో విఐపి పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. చేర్యాల, కిష్టంపేట మరియు సిద్దిపేట, కొమురవెల్లి కమాన్ నుండి వచ్చే వాహన దారులు కొమురవెల్లి బస్టాండ్ పక్కన ఉన్న ఖాళీ ప్రదేశంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్, ప్రజ్ఞాపూర్, కొడకండ్ల, చిన్న కిష్టాపూర్ కొండపోచమ్మ టెంపుల్ నుండి వచ్చే వాహనదారులకు పెట్రోల్ పంపు వెనుక భాగమున, పద్మశాలి నిత్య కళ్యాణ సత్రం ఎడమ వైపు ఉన్న ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.పార్కింగ్ ప్రదేశాల్లో తప్ప ఇతర ప్రాంతాలలో ఎవరు వాహనాలు పార్కు చేసుకోవద్దు వాహనాలు టెంపుల్ ఆవరణలోనికి అనుమతి లేదు. శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు పోలీసు వారి సలహాలు సూచనలు పాటించి వాహనాలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేసి ప్రశాంతంగా దేవుని దర్శనం చేసుకుని వెళ్లాలని పోలీస్ కమిషనర్ అనురాధ సూచించారు.

# జాతర ఉత్సవాలకు ముస్తాబైన శంభుగుట్ట ఆలయం.



- మూడు రోజులపాటు ఉత్సవాలు.
- ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ నిర్వాహకులు.

దౌల్తాబాద్ /రాయపోల్ ఫిబ్రవరి 24 ప్రజా జ్యోతి.

దౌల్తాబాద్ మండల కేంద్రంలోని కొండపై కొలువుదీరిన ఆలయం అది. నిత్య పూజలు అందుకుంటూ భక్తుల పాలిట కొలిచే కొంగుబంగారంగా నిలిచే మహిమగల దేవుడు ఆ పరమేశ్వరుడు. స్వయంభుగా వెలిసిన ఆ స్వామి యొక్క చరిత్ర, స్వామి కరుణ కటాక్షాలు తెలియాలంటే ఈ ఆలయాన్ని తప్పకుండా ఇక్కడి భక్తులు దర్శించుకోవాల్సిందేనంటున్నారు. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వర స్వామి సిద్దిపేట జిల్లాకు 37 కిలో మీటర్ల దూరంలో స్వయంభు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి, శ్రావణ మాసాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ ఆది వేణుగోపాల్ తెలిపారు. గుడిలో ఉన్నది స్వయంభు లింగం ఎవరు ప్రతిష్టించినది కాదు. భక్తుల కోసం స్వయంభు లింగంగా వెలిసిన శ్రీ శంభులింగేశ్వర దేవాలయం అతి పురాతనమైనది. రెండు వందల ఏళ్లుగా ప్రత్యేక పూజలు అందుకుంటుంది. దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్వయంభుగా వెలసిన శ్రీ స్వయంభు శంభులింగేశ్వర ఆలయం రెండు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయానికి దూరపు ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చిన ఇక్కడ దర్శించుకోవడం ఆనవాయితి. దర్శించుకున్న వారికి సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఇక్కడి ప్రతి ఏటా వచ్చే భక్తులు కథలు కథలుగా చెప్పుకుంటారు. ఐతే మహాశివరాత్రి పురస్కరించుకొని స్వయంభు శంభు లింగేశ్వర స్వామి దేవాలయ జాతర కోసం ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. స్వయంభు శంభు లింగేశ్వర స్వామి పూర్వం ఓరుగంటిగా పిలవబడేది. ఓరుగంటి కొండ గుహలో స్వయంభు శంభు లింగేశ్వర స్వామి కొలువుదీరి భక్తుల కొంగుబంగారమై ప్రస్తుతం పూజలు అందుకుంటున్న ఆ పరమేశ్వరుడు అక్కడి నుండి అలిగి దౌల్తాబాద్ కొండమీది వచ్చినట్లు స్వామివారి పాదాలు ఆనవాలుగా పట్టణంలో ఉన్నాయని, గతంలో కొంతమంది భక్తులకు ఆ పార్వతీ పరమేశ్వరుడు కలలో దర్శనమిర్చి నేను కొండపై కొలువుతీరి ఉండాలని చెప్పడంతో మరుసటి రోజు వారు దట్టమైన



అడవితో కమ్ముకున్న ప్రాంతానికి వెళ్లి చూసేసరికి స్వయంభు శంభులింగేశ్వర స్వామి భక్తులకు దర్శనమిచ్చాడని ఇక్కడి పూర్వీకులు, ఆలయ పురోహితులు చెపుతుంటారు. ఆ రోజు నుంచి ఆలయ అభివృద్ధి నిర్మాణం కోసం గ్రామస్థులు చందాలు వేసుకొని చిన్న దేవాలయాన్ని నిర్మించి దశాబ్ద కాలం నుండి అంచలంచలుగా ఆలయ అభివృద్ధి చేస్తున్నారు. ఆలయ అభివృద్ధి కోసం వేలాదిమంది భక్తులు సహాయ సహకారాలు అందిస్తున్నారు. భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు లింగేశ్వరుడు. సంతానం లేని వారికి సంతానం కలుగుతుందనేది భక్తుల నమ్మకం. సుమారుగా 200 సంవత్సరాలకు పూర్వం సిరిగారి బాలయ్య దంపతులకు చాలాకాలం వరకు సంతానం కలగకపోవడంతో సంతానం కలిగితే స్వామివారి కొండకు మెట్లను నిర్మిస్తానని మొక్కుకున్నారు. సంతానం కలిగిన వెంటనే కొండపైకి భక్తులు వెళ్లేందుకు రాతిమెట్లను ఏర్పాటు చేశారు. డాక్టర్ మురళి దంపతులకు సంతానం కలగడంతో గోపురం పైన పార్వతీ పరమేశ్వరి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి తెల్లవారుజామున అగ్నిగుండాలను ఏర్పాటు చేసి అందులో భక్తులు హర హర మహాదేవ శంభో అంటూ నడుస్తూ మొక్కులు చెల్లించడం ఈ ఆలయ విశిష్టత. ప్రస్తుతం స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఆది వేణుగోపాల్ హైదరాబాద్ జంట నగరాల్లో ఉంటున్న తన స్నేహితుల ద్వారా జాతర కోసం విరాళాలను సేకరించి మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆలయానికి అనుబంధంగా గోశాలను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి చేర్చి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని. ఆలయ భూములను పరిరక్షించాలని ఆది వేణుగోపాల్ (ఆలయ చైర్మన్) పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి జరిగే శంబు గుట్టు జాతర ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని చైర్మన్ ఆది వేణుగోపాల్ పేర్కొన్నారు.

# ఏడుపాయల జాతర ఉత్సవాలకు అదనంగా మరో 2 కోట్ల రూపాయలు

- ముఖ్యమంత్రి తో చర్చించి నిధులను విడుదల చేయించిన ఎమ్మెల్యే
- 27న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

మెదక్ (ప్రజాజ్యోతి )



తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గాభవాని దేవస్థానం మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి అదనంగా మరో 2 కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చినట్లు మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు. మంగళవారం మెదక్ నియోజక వర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పాల్గోన్న వివిధ సమావేశ కార్యక్రమంలో ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 26వ తేదీ నుండి జరగనున్న ఏడుపాయల దేవస్థానంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు దాదాపు 15 లక్షల మంది నుండి 20 లక్షల మంది రానున్న నేపథ్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కల్గకుండా ఉండేందుకు ముందు చూపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి మరో 2 కోట్ల రూపాయలు అదనంగా నిధులను తీసుకువచ్చినట్లు ఆయన పేర్కోన్నారు. జాతర ఉత్సవాల్లో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి రేపటి నుండి జరగనున్న ఏడుపాయల దుర్గభవాని దేవస్థానంలో జరగబోయే మహాశివరాత్రి జాతర ఉత్సవాలకు వచ్చే తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్నాటక, మహారాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు ఏర్పడకుంటా అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని జిల్లా అధికారులకు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. భక్తులు స్నానాలు చేసే స్నాన గట్టాల వద్ద ముందస్తు బందోబస్తుగా గజ ఈతగాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలి రేపటి నుండి జరగబోయే ఏడుపాయల జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా... ట్రాఫిక్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని... జాతరలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయాలి జిల్లా పోలీస్ యంత్రాంగానికి మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. ఎప్పటికప్పుడు జాతర ఏర్పాట్లతో పాటు జాతరకు వచ్చే భక్తుల సౌకర్యాలపై సమీక్షించాలని ఆయన సూచించారు.

# వినతిపత్రం అందజేత




మద్దూర్ ప్రజాజ్యోతి :

చేర్యాల మండలం కమలాయపల్లి గ్రామానికి చెందిన రైతులు రంగనాయక సాగర్ కాలువ నీళ్లు తమ పొలాలకు అందించాలని కోరుతూ మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో వినతిపత్రం అందజేశారు. స్పందించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధికారులతో ఫోన్లో మాట్లాడి రైతులకు నీళ్లు అందించాలని ఆదేశించారు కార్యక్రమంలో బీజే వైఎం రాష్ట్ర కార్యదర్శి సురేష్ గౌడ్ రైతులు కాలి ఐలయ్య, ఓరుగంటి శ్రీనివాస్, ఓరుగంటి చంద్రయ్య, కాలి చంద్రం, కాలి ఆంజనేయులు, కాలి కృష్ణమూర్తి, కాలి దశరతం, ఓరుగంటి శ్రీను, కొలుపుల బాలరాజు, కోలుపుల స్వామి,శనివారం రవి తదితరులు ఉన్నారు.

# ఉపవాస దిక్షకు సర్వం సిద్ధం



కొల్చారం ( ప్రజాజ్యోతి )

ప్రజలకు తెలియజేయునది ఏమనగా వీర భద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నిర్వహించు కునే మహా శివ రాత్రి పండుగను ఈ సంవత్సరం తేది 26-02-2025 మాఘ బహుళ త్రయోదశి తదనంతరం చతుర్దశి బుధ వారం మహా శివరాత్రి పర్వదినాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుటకు ప్రాతఃకాల నిత్య పూజనిర్వహించి భక్తులకు సామూహిక అభిషేకాలు నిర్వహించబడును. కావున భక్తులు, కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా వచ్చి అభిషేకాలు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాయంకాలం ఉపవాస దీక్ష విరమణకు పండ్లు ఆలయ కమిటీ ద్వార వితరణ చేయబడును. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ భద్ర కాళి సమేత వీర భద్రస్వామి అనుగ్రహం పొందగలరన్నారు. జంగం సంగమేశ్వర్ అర్చకులు, మహేష్ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.